మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

నవతెలంగాణ
1
సోమవారం 31 జూలై 2023



ఆడపిల్ల బరువు కాదు బహుమానం

నవ తెలంగాణ రాయపోల్

ఆడపిల్ల బరువు కాదు ఆడపిల్ల బహుమానమని, తల్లిదండ్రు లు ఆడపిల్ల పుడితే అవమానంగా భావించద్దని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కత్తి కార్తీక అన్నారు. రాయపోల్ మండలం మంతూర్ గ్రామంకు చెందిన నేరెళ్ల దేవేందర్, మేఘనల దంపతులకు తొలి ఆడబిడ్డ జన్మించడం జరిగింది. ఆదివారం వారికి ఇందిరమ్మ తోబుట్టు కార్యక్రమంలో భాగంగా ఐదు వేల రూపాయల చెక్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో చాలామంది తల్లిదండ్రులు ఆడపిల్ల పుట్టిందంటేనే భారంగా భావిస్తున్నారని ఆడపిల్ల భారం కాదని ఇంటికి దీపం మహాలక్ష్మిలాగా కుటుంబానికి, ఇంటికి కళ తెస్తుందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఆడపిల్లను బతకనిద్దాం ఆడపిల్లను ఎదగనిద్దామని ప్రోత్సాహకంగా ఆడపిల్లను జన్మనిచ్చిన దంపతులకు ఇంద్రమ్మ తోబుట్టు కార్యక్రమంలో భాగంగా టీం కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆడబిడ్డకు బేబీ కిట్, బేబీ డ్రెస్, 5 వేల రూపాయల పోస్టల్ ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందజేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో సత్తు అశోక్ రెడ్డి, టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నల్ శ్రీనివాసరావు, కొత్త దేవి రెడ్డి, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఐరేని సాయితేజ గౌడ్, ఎల్లం పాల్గొన్నారు.

ట్రబుల్ షూటర్.. హరీశ్‌రావు



సమస్యలొస్తే బేంబేలెత్తిపోవడం, ఎదిరించలేక పారిపోవడం చూస్తుంటాం. కానీ..! సమస్య ఎంతటిదైనా సులువుగా పరిష్కరించడం, అసలు సమస్యే తలెత్తకుండా ముందే చక్కదిద్దడం కొందరికే సాధ్యం. వారినే టార్చ్ బేరర్...ట్రబుల్ షూటర్ అంటుంటాం. ఆ కోవకు చెందిన వారే రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు. తెలంగాణ ఉద్యమంలో కెరటంలా దూసుకెళ్లిన హరీశ్‌రావు ఉమ్మడి రాష్ట్రంలోనే మంత్రిగా పరిపాలనాదక్షతను చాటారు. స్వరాష్ట్రం సిద్ధించాక ఆర్థిక మంత్రిగా సమర్థతను చూపారు. జనం మెచ్చిన నేతగా రాష్ట్రాభివృద్ధి కోసం హర్నిశలు కృషి చేస్తున్నారు. ప్రభుత్వ పరంగా పాలనా వ్యవహారాల్ని చక్కదిద్దడమే కాకుండా పార్టీని బలోపేతం చేయడంలో ట్రబుల్ షూటర్‌గా అంతా తానై బీఆర్ఎస్ హాట్రిక్ విజయం సాధించేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు.

- సిద్దిపేట నుంచి ఆరుసార్లు గెలుపు
- కీలక శాఖలను సమర్థవంతంగా నడిపిన అనుభవం
- ప్రభుత్వాన్ని.. పార్టీని నడపడంలో దిట్ట
- అభివృద్ధిని పరుగులు పెట్టించడంలో తన్నీరు ముద్ర
- హాట్రిక్ ప్రభుత్వం నెలకొల్పేందుకు వ్యూహాలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు రాజకీయ చతురత కల్గిన నాయకుడుగా చెప్పొచ్చు. ఓటమి ఎరుగని ప్రజా ప్రతినిధిగా నిత్యం ప్రజల్లో మమేకమై సేవ చేసే నాయకుడిగా పేరుగాంచారు. సిద్దిపేట నియోజకవర్గంలో 2001 నుంచి టీఆర్ఎస్ వరుస విజయాలు సాధించింది. అంతకు ముందు నాలుగు సార్లు చంద్రశేఖర్‌రావు ఎమ్మెల్యేగా గెలిచారు. 2004 నుంచి ఇప్పటి వరకు ఏడు సార్లు ఎన్నికలు జరుగగా ఆరు సార్లు హరీశ్‌రావు గెలుపొందారు. 2004 ఎమ్మెల్యేగా గెలిచాక వైఎస్సార్ మంత్రి వర్గంలో ఉమ్మడి రాష్ట్రంలో యువజన సర్వీసుల శాఖ మంత్రిగా పనిచేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్ర ఆర్థిక మంత్రిగా ఐదేళ్లు పనిచేసిన ఆయన ప్రస్తుతం ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నారు. సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి రాష్ట్రానికే కాదు దేశానికే రోల్ మోడల్‌గా మారింది. అన్ని నియోజకవర్గాలూ సిద్దిపేట అయితే బాగుండు అని పించేలా చేయడంలో హరీశ్‌రావు అహర్నిషల కృషి ఉందనడం అతియోశక్తికాదు.

పరుగులు పెట్టిన అభివృద్ధి

బీఆర్ఎస్‌లో మంత్రి హరీశ్‌రావు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తారనే పేరు తెచ్చుకున్నారు. ప్రభుత్వ పరంగా పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల్ని రూపొందించడంలో వాటిని అమలు చేయడంలోనూ ఆయన పాత్ర కీలకంగా కనిపిస్తది. ఆర్థిక, ఆరోగ్య శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన అనేక సంస్కరణలు చేశారు. సంక్షేమ పథకాలకు నిధుల కొరత రాకుండా చూస్తున్నారు. అభివృద్ధి విషయంలోనూ రాజీపడట్లేదు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడంలో ఆయనే ప్రధాన కారణంగా చెబుతారు. రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టుల్ని కూడా ఇన్‌టైంలో పూర్తి చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల్ని పూర్తి చేయడం ద్వారా మెతుకు సీమలో కోన సీమను మించి పంటలు పడేలా చేశారు. సిద్దిపేట జిల్లాలో శ్రీరంగ నాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, తోటపల్లి, గౌరవెల్లి-గండిపల్లి, తపస్పల్లి రిజర్వాయర్లు నిర్మించి సస్యశ్యామలం చేశారు. సంగారెడ్డి జిల్లాలో కరువు ప్రాంతాలైన నారాయణఖేడ్, జహీరాబాద్‌తో పాటు అందోల్ నియోజకవర్గాల్లో 3 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు బసవేశ్వర, సంఘమేశ్వర లిఫ్టు పథకాల్ని మంజూరు చేయించి పనులు చేపట్టారు. వైద్య పరంగా సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ మూడు జిల్లాల్లోనూ మెడికల్ కళాశాలలు సాధించారు. ఆసుపత్రుల్ని అభివృద్ధి పరిచి మెరుగైన వైద్యం అందేలా చూశారు. విద్య, పారిశ్రామికాభివృద్ధిని సాధించడంలోనూ ఆయన ముందున్నారని చెప్పాలి.

అంతా తానై నడుపుతున్న తన్నీరు

రాష్ట్ర రాజకీయాల్లోనే ట్రబుల్ షూటర్‌గా ఉన్న హరీశ్‌రావు బీఆర్ఎస్‌ను అంతా తానై నడుపుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో అన్ని ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల్లోనూ బీఆర్ఎస్ జెండా ఎగేరేలా చేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నిధుల కొరత రాకుండా చూస్తున్నారు. ప్రజల అవసరాల్ని గుర్తించి పరిష్కరించడంలో అందే వేసిన చెయ్యిగా ఉన్నారు. మరో పక్క పార్టీని బలోపేతం చేస్తున్నారు. అన్ని నియోజకవర్గా ల్లోనూ బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం లేకుండా చేయడంలో సఫలీకృతం అవుతున్నారు. సిద్దిపేట లో లక్షా యాభైవేలకు పైగా మెజార్టీ సాధించే దిశగా నిరంతరం నియోజకవర్గంలో పనిచేస్తు న్నారు. కల్వకుంట్ల వంశీధర్‌రావు నియోజకర్గంలో రాజకీయంగా పావులు కదిపే ప్రయత్నం చేసినా దాన్ని ఆదిలోనే గమనించి ఆయన్ను పార్టీ మహారాష్ట్ర ఇంచార్జీగా పంపడంలో సఫలీకృతమ య్యారు. గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ గెలుపులో హరీ శ్‌రావే అంతా తానై పనిచేశారు. మళ్లీ కేసీఆర్ గెలు పు బాధ్యతలు కూడా ఆయనే తీసుకోనున్నారు. దుబ్బాకలో సైతం ఇప్పటి వరకు ఆయనే అన్ని చూశారు. అక్కడ బలమైన అభ్యర్థిని బరిలోకి దించేందుకు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని నియోజకవర్గంపై కేంద్రీకరించి పనిచేయిస్తున్నారు. ఇక హుస్నాబాద్, జనగాంలోనూ బీఆర్ఎస్ గెలుపుకు అవసరమైన శక్తిని సమకూర్చుతున్నారు. మెదక్, నర్సాపూర్‌లోనూ పార్టీలో రెండు మూడు గ్రూపులుగా పనిచేస్తున్న పరిస్థితిని గమనించిన ఆయన అందర్నీ పార్టీ కోసం పనిచేసేలా ప్రయత్నాలు సాగిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ గెలుపు కోసం పావులు కదుపుతున్నారు. జహీరాబాద్‌లో కాంగ్రెస్ కీలక నాయకుడుగా ఉన్న నరోత్తం, సామాజిక కార్యకర్త ఢిల్లీ వసంత్, ఇతర ప్రజా ప్రతినిధుల్ని బీఆర్ఎస్‌లో చేర్చుకుని కాంగ్రెస్‌ను దెబ్బతీశారు. సంగారెడ్డిలోనూ కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకు సిట్టింగ్ ఎమ్మెల్యే జగ్గారెడ్డిని సైతం మచ్చిక చేసుకోగలిగారు. అవసరమైతే జగ్గారెడ్డి బీఆర్ఎస్‌లో చేరినా ఆచర్యపడాల్సిన అవసరంలేదు. పటాన్‌చెరు, నారాయణఖేడ్ అందోల్‌లో సైతం కాంగ్రెస్, బీజేపీ బలపడకుండా చూస్తున్నారు. రెండు పార్లమెంట్, పది అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచేందుకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంలో దూసుకుపోతున్నారు.

వర్షాలతో నష్ట పోయిన రైతాంగాన్ని, ప్రజలను ఆదుకోవాలి

- ఇండ్లు కూలిపోయిన పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చుక్క రాములు

నవతెలంగాణ-సంగారెడ్డి

భారీ వర్షాల కారణంగా పంటలు నష్ట పోయిన రైతాంగాన్ని, ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇండ్లు కూలి నిరాశ్రయులైన పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ.. ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు వేలాది ఎకరాల్లో పంట నీటమునిగి



పాడైందన్నారు. పంట పొలాల్లో నీరు నిలవడంతోపాటు.. పలుచోట్ల వరద దాటికి పంటలు కొట్టుకుపోయాయన్నారు. కాబట్టి సంబంధిత అధికారులు తక్షణం పరిశీలనకు వెళ్లి నష్టం అంచనా లెక్కకట్టాలన్నారు. భారీ వర్షాలతో అనేకచోట్ల ఇండ్లు కూలి నిరాశ్రయులయ్యారన్నారు. ఇండ్లు కోల్పోయిన వారందరికీ మానవతా దక్పథంతో ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అనేక గ్రామాల మధ్య రోడ్లు కొట్టుకుపోయి ప్రయాణ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతర్గత రోడ్లు సరిగా లేక తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. దీనికితోడు ప్రస్తుతం అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నదన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సహాయ కార్యక్రమాల్లో తమ పార్టీ శ్రేణులు పాల్గొని ప్రజలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం, కే.రాజయ్య, జి.సాయిలు, ఎస్.నరసిం హారెడ్డి, నాయకులు మహిపాల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విష్ణువర్ధన్ రెడ్డి అకాల మరణం బాధాకరం

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత, ఎంపీ బీబీ పాటిల్

నవతెలంగాణ-పటాన్‌చెరు



అతి పిన్న వయసులో తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయాల్లో ఎదుగుతున్న గూడెం విష్ణువర్ధన్ రెడ్డి అకాల మరణం అత్యంత బాధాకరమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుమారుని కోల్పోయి తీవ్ర విషాదంలో మునిగిపోయిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఆదివారం ఎమ్మెల్సీ కవిత, పార్లమెంటు సభ్యులు బీబీ పాటిల్‌లు కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కన్నీరు మున్నీరవుతున్న ఎమ్మెల్యేని కవిత ఓదార్చారు. నిరంతరం నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే ఎమ్మెల్యేకు పుత్రశోకం కలగడం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

టమాట రూ.200

నవతెలంగాణ-జోగిపేట



ఆదివారం జోగిపేట సంతలో టమాట కిలో రూ.200కు చేరింది. దీంతో టమాటాలు కొనేందుకు ప్రజలు జంకుతున్నారు. అమాంతం పెరిగిన టమాట ధరలను చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. టమాటాల కొరత ఉండటంతో కూడా మార్కెట్లో అంతగా దొరకడం లేదు. దీంతో తక్కువ మోతాదులో కొనుగోలు చేసుకుంటూ సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.


అనారోగ్యాన్ని భరించలేక వృద్ధుడి ఆత్మహత్య



నవతెలంగాణ రాయపోల్: భార్య భర్తలు ఇద్దరూ అనారోగ్యంతో బాధపడుతూ మానసికంగా కృంగిపోయిన వ్యక్తి పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రామ్ సాగర్ గ్రామానికి చెందిన రాగి సత్తయ్య(65) గత సంవత్సరం నుండి పక్షవాతంతో బాధపడుతున్నాడు. తన భార్య రాగి లక్ష్మి కూడా 2 సంవత్సరాల నుండి పక్షవాతంతో బాధపడుతోంది. ప్రస్తుతం దంపతులిద్దరూ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఎన్ని రోజులైనా ఆరోగ్యం బాగుపడదనే ఉద్దేశంతో మానసికంగా దంపతులు కృంగిపోయి ఈ నెల 25వ తేదీన మంగళవారం రాత్రి సత్తయ్య పురుగుల మందు సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హుటాహుటిన గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం లక్ష్మక్కపల్లి ఆర్విఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సత్తయ్య ఆదివారం మృతి చెందారు. మృతుడి కుమారుడు బాల్ రాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ దుబ్బాక రూరల్



సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద చీకోడు జెడ్పి హెచ్ ఎస్‌హై స్కూల్‌లో ఆదివారం 1996-1997 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరి గింది. ఈసందర్భంగా 1996-1997 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థి విద్యార్థులంతా కలిసి 25 సంవత్సరాల తర్వా త మొట్టమొదటి గెట్టు గెదర్ పార్టీని ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. అంతకు ముందు ఆ పాఠశాలలో చదువుకున్న రోజులను వారంతా నెమరువేసుకుని వారీ గురువైన గన్నే బాల్ రెడ్డిని శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు గన్నే బాల్ రెడ్డి, ఉపాధ్యాయులు సత్తయ్య,వారికి శాలువలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తౌడ శ్రీనివాస్, గంబీర్ పూర్ సర్పంచ్ విద్యార్థులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

1న జిల్లా అథ్లెటిక్స్ ఎంపికలు

నవ తెలంగాణ - సిద్దిపేట


సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు1న స్థానిక స్టేడియం మైదానంలో ఉదయం 7 గంటలకు జవలిన్ త్రో, 100,400 మీటర్ల పరుగు పందెం పోటీలు, అండర్14, 16, 18, 20 విభాగాలలో బాల, బాలికలకు, స్త్రీ , పురుషులకు జిల్లా స్తాయి ఎంపికలు ఉంటాయని ఆ సంఘం అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి కర్రోల్ల వెంకటస్వామి గౌడ్ తెలిపారు. ఇందులో ప్రతిభ చూపించిన వారు ఆగస్టు 7న జాతీయ జావలిన్ త్రో దినోత్సవం సందర్భంగా హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి కలవారు పుట్టిన ధ్రువ పత్రం, ఎస్ ఎస్ సి మెమో తేవాలని, 9704661898 ,7893506023, 9704061543లో సంప్రదించాలన్నారు.

ఓటాబండీ, వీఆర్ఏలను పాత పద్ధతిలోనే కొనసాగించాలి

నవ తెలంగాణ రాయపోల్

ఓటాబండీ పద్ధతిలోనే గ్రామ రెవెన్యూ సహాయకులుగా పని చేస్తున్న వారిని(వీఆర్ఏ)లను క్రమబద్ధీకరిస్తే వేల కుటుంబాల జీవితాలు ఆగమయ్యే పరిస్థితిలో నెలకొన్నాయని, వారిని పాత పద్ధతిలోనే కొనసాగించి ఓటాబండీ వీఆర్ఏలుగా (ఉద్యోగం) విధులు నిర్వహిస్తున్న వారి కుటుంబాలు వంతులవారీగా ఏడాది లేదా రెండు సంవత్సరాలకు ఒకసారి వంతుల వారిగా మారుతూ పనిచేసే వారి కుటుంబాలు పోషించుకుంటున్నారని ఓటాబండీ వీఆర్ఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చందా రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని శతాబ్దాల క్రితం 0.50 పైసల వేతనం నుండి గ్రామంలోని ప్రజలకు ప్రభుత్వ అధికారులకు సేవలు అందిస్తూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్నారు. టిడిపి హయాంలో క్రమ పద్ధతిలో అప్పుడు ఎవరు పని చేస్తున్నారో వారినే పర్మినెంట్ వీఆర్ఏలుగా రికార్డుల్లో పేర్లు నమోదు చేశారు.అయినప్పటిని వారి పేరు మీదనే అప్పటి నుండి ఇప్పటి వరకు ఓటబంది వీఆర్ఏలుగా వంతుల వారిగా విధులు నిర్వహిస్తూ వేతనాలు తీసుకుంటున్నారు. వీఆర్ఏలు మాత్రం పాత పద్ధతిలోనే కొనసాగించాలని తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించిన సందర్భాలు కూడా ఉన్నాయి. గతంలో ఏపీపీఎస్సి ద్వారా ప్రభుత్వం దాదాపు 3 వేల మంది వీఆర్ఏలను నియమించింది. గతంలో ఎన్నోసార్లు వీఆర్ఏలను క్రమబద్ధీకరించాలంటూ ఉద్యమాలు నిరసనలు రోజుల తరబడి కొనసాగాయన్నారు. వాటి ఫలితంగానే గతంలో ఇచ్చిన హామీ మేరకు క్రమబద్ధీకరణ సమస్య ఓ కొలిక్కి వచ్చింది. గత మే నెల 18న జరిగిన క్యాబినెట్ సమావేశంలో సీఎం కేసీఆర్ వీఆర్ఏలను క్రమబద్ధీకరిస్తామని వచ్చిందన్నారు. తాతల కాలం నుండి వెట్టి చాకిరి చేసి 0.50 పైసల పని చేశామని ఇప్పుడు ఒకే వ్యక్తికి ఉద్యోగం కట్టబెట్టడం వల్ల ఓట బంది ద్వారా విధులు నిర్వహించే వేల కుటుంబాలకు ఆర్థిక నష్టం జరగడమే కాకుండా ఉపాధి కోల్పోయి అన్యాయం జరుగుతుందన్నారు. పట్టాదారులు కేవలం 23 వేల మంది మాత్రమే ఉన్నారని, ఓటా బండీ వాటాదారులు 5 లక్షల మంది ఉన్నారని ప్రభుత్వం వీఆర్ఏలను క్రమబద్ధీకరించడం ద్వారా 23 వేల మంది కోసం 5 లక్షల మందికి అన్యాయం చేస్తుందని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం పునరాలోచించాలని పాత పద్ధతిలోనే వీఆర్ఏలను ఓటా బందీ ప్రకారం కొనసాగించాలని డిమాండ్ చేశారు.

కల్వర్టు నిర్మాణం వేగవంతం చేయాలి



నవతెలంగాణ దుబ్బాక రూరల్


రఘోత్తంపల్లి గ్రామంలో నిర్మించిన కల్వర్టు నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయని, అధికారులు, కాంట్రాక్టర్లు త్వరితగతిన ఈ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులు తీర్చాలని రఘోత్తంపల్లి గ్రామ సర్పంచ్ రెడ్డి దేవి రెడ్డి, గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రఘోత్తంపల్లి గ్రామంలో వారు మాట్లాడుతూ రఘోత్తంపల్లి, ఆకారం మీదుగా బిబిపేట వెళ్లే మార్గం పూర్తిగా అధ్వానంగా మారిందని ఇక్కడ ఏర్పాటుచేసిన కల్వర్టు అసంపూర్తిగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గత కొన్ని సంవత్సరాలుగా రామక్కపేట, రఘోత్తంపల్లి, ఆకారం, మీదుగా బీబీపేట వెళ్లే మార్గం పూర్తి అధ్వానంగా మారడంతో ఈ కాల్వర్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, కల్వర్టు పనులు అసంపూర్తిగా జరగడంతో ఇక్కడి నుండి వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షానికి ఈ రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారి ప్రయాణికులకు ప్రజలకు ఇక్కడి నుండి వెళ్లడానికే భయం వేస్తుందని, గత కొన్ని రోజుల క్రితం ఇక్కడ రోడ్డు ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయని వారు అన్నారు. ఆర్టీసీ బస్సు ప్రయాణాలు చేయాలన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. కల్వర్టు నిర్మాణ పనులు అసంపూర్తిగా ఏర్పాటు చేసిన సదరు కాంట్రాక్టర్ పై అధికారులు తగు చర్యలు తీసుకొని కల్వర్టు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కోరారు.

విద్యుత్ అధికారులపై ఫిర్యాదు

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన 16 మంది రైతులు విద్యుత్ లైన్ మెన్, లైన్ ఇన్స్పెక్టర్, జేఎల్ఎంలపై మద్దూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు చెట్కూరి శ్రీశైలం, కొండ సిద్ధిరాములు, చేట్కూరి మల్లేశం, సురేష్, తుమ్మలపల్లి రవి, సాయిలు, శేఖర్, బోడపట్ల బాలయ్య, భాష బోయిన కుమార్, మేడిచెల్మి సందీప్, సహదేవులు, కొమురెల్లి మాట్లాడుతూ గత పది రోజుల నుండి కురిసిన వర్షాలకు ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో రైతులను సొంతంగా డబ్బులు వేసుకొని ట్రాన్స్ఫార్మర్ ను మరమ్మతులు చేసుకున్నామని తెలిపారు. సాంకేతిక మూలంగా తరచూ ట్రాన్స్ఫార్మర్ కాలిపోతుండడంతో సమస్య పరిష్కరించాలని మద్దూరు ఏఈ సుధీర్ బాబుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమపై ఏఈకి ఫిర్యాదు చేస్తారా అని లైన్ మెన్, లైన్ ఇన్స్పెక్టర్, జేఎల్ఎం లు తమ ట్రాన్స్ఫార్మర్ వద్ద ఫీజులు పీకేసి ఎవరికి చెప్పకుంటారో చెప్పుకోమని బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఘనంగా రాధాకృష్ణ శర్మ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - చిన్నకోడూరు


బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి పాల్గొని మాట్లాడారు. రంగనాయక స్వామి కృప, మంత్రి హరీష్ రావు సహకారం, ప్రజల దీవెనలతో రాధాకృష్ణ శర్మ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. అన్ని ధానాల్లో కెల్లా రక్త దానం మిన్న అని, ఆపత్కార సమయంలో రక్తం అవసరమయ్యే వారి కొరకు రక్తాన్ని అందించే వారు ప్రాణదాతలతో సమానమన్నారు. రాధాకృష్ణ శర్మ జన్మదినం సందర్భంగా స్వచ్ఛందంగా యువకులు రక్త దానం చేయుటకు ముందుకు వచ్చారని, 100 యూనిట్ల రక్తం సేకరించినట్లు తెలియజేశారు. రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలు అందించినట్లు తెలిపారు. రక్తదానం చేసిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో ప్రతి సంవత్సరం జన్మదిన వేడుకలు పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు రాధాకృష్ణ శర్మ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షులు కీసరి పాపయ్య, పిఏసీఎస్ చైర్మన్ బొడిగే సదానందం గౌడ్, కనకరాజు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు కాముని ఉమేష్ చంద్ర, సర్పంచ్ సురగోని చంద్రకళ రవి గౌడ్, బట్టు లింగమూర్తి, గాజుల బాబు, ఎంపీటీసీ దుర్గారెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రమౌళి గౌడ్,నాయకులు లింగం, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

కోహెడకు అంబులెన్స్ కేటాయింటాలంటూ రాస్తారోకో

నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండల కేంద్రంలో 108 అంబులెన్స్‌ను కేటాయించాలంటూ ఆదివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద గ్రామ యువత ఆధ్వర్యంలో సుమారు మూడు గంటలకు పైగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడి ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఏదైనా అత్యవసరమైతే బెజ్జంకి నుండి అంబులెన్స్‌కు కాల్ చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సమయాలలో అనుకున్న పరిస్థితులలో అంబులెన్స్ రాకపోవడంతో ఎప్పటికే ఎన్నో జరగరాని ప్రమాదాలు జరిగాయన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంబులెన్స్‌ను కోహెడకు కేటాయించాలని పేర్కొన్నారు. రానున్న రోజులలో ఇదే జరిగితే ఎన్నో ప్రమాదాలకు అనుకున్న పరిస్థితులలో అంబులెన్స్ అందకపోవచ్చునని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైన మండల అధికారులు, నాయకులు స్పందించి కోహెడ మండల కేంద్రంలో అంబులెన్స్ ఏర్పాటుకు సహకరించాలని వారు కోరారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నాతో మూడు గంటలకు పైగా రాకపోకలకు పలు ఇబ్బందులకు ప్రయాణికులు ఎదుర్కొన్నారు. దీంతో ఎస్సై నరేందర్‌రెడ్డి జోక్యంతో సమస్య సద్దుమణిగింది.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పలువురికి ఘనంగా సన్మానం



నవ తెలంగాణ-దౌల్తాబాద్

ఆర్యవైశ్య సంగం ఆధ్వర్యంలో సిద్దిపేట బచ్చన్నపేట మండల పరిధిలోని కొడువటూర్ సిద్దేశ్వర ఆలయంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ ప్రథమ సమావేశంలో భాగంగా ఆదివారం ఉమ్మడి దౌల్తాబాద్ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గంలో సభ్యులుగా రెండోసారి అవకాశం దక్కిన సందర్భంగా పబ్బ అశోక్ గుప్తా, గంప మమత రవి గుప్తా కుమార్తె సౌమ్య పదవ తరగతిలో 9.8 సాధించిన విద్యార్థిని సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయిత రత్నాకర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కాచం నవీన్, దౌల్తాబాద్ పట్టణ అధ్యక్షుడు గంప రవి, ప్రధాన కార్యదర్శి అయితే చంద్రశేఖర్, ఆంజనేయులు, టౌన్అధ్యక్షులు పద్మ అరుణ, మమత, ఇంకా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అప్పు తీర్చలేక వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ దుబ్బాక, దుబ్బాక రూరల్

చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దుబ్బాక మున్సిపాలిటీలో ఆదివారం చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం... సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దుంపలపల్లి వార్డుకు చెందిన కుక్కల బిక్షపతి (45), కులం ఎస్సీ మాదిగ వృత్తి రీత్యా వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఐతే ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పులు చేశాడు. తాజాగా ట్రాక్టర్ కొనుగోలు చేసి కిస్తీలు కట్టలేకపోవడంతో అప్పులు పెరిగాయి. దీంతో పెరిగిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక తీవ్ర మనస్తాపానికి గురైన రైతు బిక్షపతి తన వ్యవసాయ పొలంలోనే కానుగ చెట్టుకు నైలాన్ తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న దుబ్బాక పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్ట్ నిమిత్తం దుబ్బాక వంద పడకల ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా.. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ గంగరాజు తెలిపారు

దుబ్బాకలో ముమ్మాటికి గులాబీ జెండా ఎగరడం ఖాయం

నవ తెలంగాణ రాయపోల్

అభ్యర్థి ఎవరైనా దుబ్బాక నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని రాయపోల్ మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకింది మంజూర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కంచుకోటగా ఉన్న దుబ్బాకలో రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ తిరుగులేదని బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఉప ఎన్నికల్లో మోసపోయి గోసపడ్డామని ప్రజలు ఆలోచించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. దేశంలో ఎక్కడైనా విధంగా తెలంగాణలో అనేక అభివృద్ధి సంక్షేపతకాలు ప్రవేశ పెట్టడం ద్వారా అటు రైతులు ఇటు ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ వైపే ప్రజలు ఉన్నారని ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు కూడా రావని ఆయన గుర్తు చేశారు. దుబ్బాక నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ చాలా బలంగా ఉందని కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉండి పార్టీ విజయానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

సంగారెడ్డి
2
నవతెలంగాణ
సోమవారం 31 జులై 2023

వక్ఫ్ భూముల్లోని సమస్యల పరిష్కారానికి సహకరించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్‌లోని వక్ఫ్ భూముల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చైర్మెన్ మసీదుల్లా ఖాన్ సహకరించాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం జహీరాబాద్‌కు ఓ ప్రయివేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మెన్ మసిఉల్లా ఖాన్‌కు ఘనంగా స్వాగతం పలికి క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ మంకాల్ సుభాష్, మాజీ ఆత్మ చైర్మెన్ విజయకుమార్, బండి మోహన్, ఢిల్లీ వసంత్, దిశ మెంబర్ ఇజ్రాయేల్ బాబీ, వెంకటేశం,ప్రభు పటేల్,సత్యం ముదిరాజ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి మందిరానికి రూ.10లక్షల విరాళం



నవతెలంగాణ-నారాయణఖేడ్

మున్సిపాల్టీలోని వైస్ చైర్మెన్ పరశురాం వార్డులో గల మహంకాళి ఆలయం శిథిలావస్థకు చేరుకున్నదని.. ఆలయ మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కాలనీ వాసులు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డిని ఆదివారం కలిశారు. దీంతో ఆయన రూ.10 లక్షలు మంజూరు చేశారు. అలాగే ఆలయం వద్ద రూ.10 లక్షలతో బీసీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ కూడా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను స్థానిక పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మున్సిపల్ చైర్మెన్ రూబీనా నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, మార్కెట్ కమిటీ చైర్మన్ తనయులు అభిషేక్ షేట్కార్,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు అంబదాస్, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు నగేష్ సేట్, నాయకులు కొమ్ము శేఖర్, స్థానిక పెద్దలు సుదర్శన్ గౌడ్, రాంచందర్ గౌడ్, రవి గౌడ్, లక్ష్మ గౌడ్, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.



బాబురావు జన్మదినం సందర్భంగా అన్నదానం

నవతెలంగాణ-జోగిపేట

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ జి.బాబురావు జన్మదినం సందర్భంగా ఆదివారం జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుండిగల్‌లోని పల్లవి అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జాయింట్ డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ డాక్టర్ కే.అనంతరెడ్డి మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబురావు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఆయన చేస్తున్న సేవలను లయన్స్ క్లబ్ సభ్యులు స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ సంవత్సరం జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు క్లబ్ తరపున చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగిపేట క్లబ్బు కోశాధికారి బి. రవి శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎం.రాజు, సభ్యులు జి.సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వెంకట్ రెడ్డి మృతి తీరని లోటు

నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి శనివారం రోజున రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందాడు. కాగా ఆయన మృతి పార్టీకి తీరని లోటని బీఆర్ఎస్ నాయకులు వై.నరోత్తం అన్నారు. ఆదివారం మొగుడంపల్లి మండలం గోపన్‌పల్లి గ్రామానికి వెళ్లి వెంకట్‌రెడ్డి పార్థివ దేహానికి నివాళ్లర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి, మహ్మద్ యూసుఫ్, ఎస్.గోపాల్,మాజీ ఎంపీటీసీ లింగన్న, ఎంపీటీసీ రామచందర్, ఉపసర్పంచ్ సురేష్, జి.నర్సింలు, అంజన్న తదితరులు పాల్గొన్నారు.



అనారోగ్యానికి గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

వర్షాకాలంలో అనారోగ్యానికి గురికాకుండా జాగ్రత్తలు వహించాలని మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్‌రెడ్డి అన్నారు. బొల్లారంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం వర్షాకాలం ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో గాలిలో తేమ ఎక్కువగా ఉండడంతో.. బ్యాక్టీరియా, వైరస్‌లు వ్యాపించి అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నదన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాలన్నారు. రోగాలు బారిన పడిన వారికి చికిత్స అందజేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, డాక్టర్లు రాధిక, భవానీ, హెల్త్ అసిస్టెంట్ పరమేశ్వర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మణిపూర్ ఘటనకు నిరసనగా భారీ ర్యాలీ

నవతెలంగాణ-కంది

మణిపూర్‌లో జరుగుతున్న హింసాత్మక ఘటనలకు నిరసనగా యునైటెడ్ క్రిస్టిన్ ఫోరం ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని అన్న క్రిస్టియన్ సంఘాలు ఏకమై సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఐ.బి మీదుగా కొత్త బస్టాండ్ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు, అక్కడి నుంచి సీఎస్ఐ చర్చి వరకు సాగింది. దాదాపు 5 వేయిల మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ అధ్యక్షులు రుబిన్ రెడ్డి, డాక్టర్ మధు, సునీల్ కుమార్, వివిధ సంఘాల పాస్టర్స్ విజయరావు, సత్య పాల్, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



బోనాల వేడుకలో పాల్గొన్న ప్రముఖులు

నవతెలగాణ-మనూర్

మండలంలోని దోసపల్లి గ్రామంలో ఆదివారం ఘనంగా బోనాల వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు సురేష్ షెట్కార్, డీసీసీ కార్యదర్శి పి.చంద్రశేఖర రెడ్డిలు పాల్గొని.. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. వారితో పాటు సుభాష్ పాటిల్, నారాయణ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దారెడ్డి, నర్సింలు, గ్రామస్తులు దత్తు, అశోక్, బిరాదర్ కుషప్ప, రాజు, బిరదర్ ఈరన్న, శేరి జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సదస్సు వాయిదా

నవతెలంగాణ-జహీరాబాద్

పస్తాపూర్ ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో నేడు(సోమవారం) జరగాల్సిన రైతు సదస్సు వాయిదా వేసినట్టు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు నరసింహారెడ్డి తెలిపారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో పార్టీ ముఖ్య నాయకత్వం పర్యటిస్తున్నందున ఈ రైతు సదస్సును తాత్కాలికంగా వాయిదా వేసినట్టు చెప్పారు. రైతు సోదరులు, రైతు కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి పథంలో ఖేడ్ మున్సిపాల్టీ

- ఎమ్మెల్యే చొరవతో అన్ని రంగాల్లో అభ్యున్నతి
- ఇంటింటికి నల్లా కనెక్షన్లు, ప్రతీ వార్డుల్లో సీసీరోడ్లు
- ఆకర్షిస్తున్న ఆక్సిజన్ పార్కు..
- డివైడర్ మధ్యలో చెట్లు, లైటింగ్ సిస్టంతో వెలుగు జిలుగులు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఒకప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నారాయణఖేడ్ పట్టణం ప్రస్తుతం అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నది. ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవతో అన్ని రంగాల్లో దినదినాభివృద్ధి చెందుతున్నది. గత పాలకులు అభివృద్ధి అడ్డు కట్ట వేసినా.. ప్రస్తుత ఎమ్మెల్యే నిరంతరం అందుబాటులో ఉంటూ పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నారు. అంతేకాకుండా ప్రస్తుత మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా బేగం నజీబ్ రాత్రింబవళ్లు మున్సిపాల్టీ పట్టణంలో అందుబాటులో ఉంటూ.. ప్రజలకు, కార్మికులకు, చిరు వ్యాపారస్తులకు ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరి స్తున్నారు. పరిష్కారం చేయడం కోసం తన ఎల్లవేళలా పనిచేశారు.

ఆకర్షణీయంగా ఆక్సిజన్ పార్కు..

రూ.60 లక్షల ఖర్చుతో పట్టణలో అద్భుతంగా నిర్మించిన ఆక్సిజన్ పార్క్ అందరినీ ఆకర్షిస్తున్నది. ఈ పార్కులో ఓపెన్ జిమ్, చిల్డ్రన్ గేమ్స్ లాంటి ఏర్పాట్లు చేయడంతో.. ఇటు చిన్నపిల్లలతో పాటు పెద్దలూ కాలక్షేపానికి పార్కుకు వస్తున్నారు. వాకింగ్, ఓపెన్ జిమ్ సౌకర్యం కూడా ఉండడంతో ఉదయం, సాయంత్రం ఎంతోమంది ఆరోగ్య ప్రియులు పార్కుకు వస్తున్నారు.

మున్సిపాల్టీ ఏర్పాటు నుంచి నిధుల ఖర్చు..	
టీయుఎఫ్ఐడీసీ నిధుల నుంచి	రూ.15 కోట్లు
ఎస్డిఎఫ్ నిధుల నుంచి	రూ.25 కోట్లు
టీయూఎఫ్ఐటీసీ నిధుల నుంచి	రూ.10 కోట్లు
డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి	రూ.2కోట్లు
రోడ్డు సేఫ్టీగ్రాంట్ నిధుల నుంచి	రూ.50 కోట్లు
మున్సిపల్ నిధుల నుంచి	రూ.10 కోట్లు
మొత్తం	రూ.112 కోట్లు

రూ.9కోట్ల ఖర్చుతో ఇంటింటికీ నల్లా కనెక్షన్లు..

రూ.9కోట్ల ఖర్చుతో పట్టణంలోని ఇంటింటికి మిషన్ భగీరథ పథకం ద్వారా 7వేల నల్లా కనెక్షన్లు ఇచ్చారు. పట్టణంలో ఐదు ట్యాంకులు నిర్మించారు. 100 కిలోమీటర్ల మేర పైప్ లైన్ వేశారు. కాగా పట్టణ ప్రజల కోసం నిత్యం 15 లక్షల లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నారు.

ప్రతీ వార్డులో సీసీరోడ్లు..

పట్టణంలోని ప్రతి వార్డులో సీసీ రోడ్లు, మురికి కాలువలు, కమ్యూనిటీ హాల్స్ నిర్మించారు. ముదిరాజ్ భవన్, అంబేద్కర్ భవన్, బుడగ జంగం భవన్, పీర్ల భవన్, విశ్రాంతిభవన్, బంజారా భవన్, ఫంక్షనల్ ఆడిటోరియం నిర్మించడంతో సబ్బండ వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేసున్నారు. అలాగే పట్టణంలో రాజీవ్ చౌక్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు సీసీరోడ్లు, వీధి దీపాలు, డివైడర్లు, వాటిల్లో అందమైన చెట్లను పెంచడంతో అద్భుతంగా కనిపిస్తున్నది. వీటన్నింటి కోసం ఒక కోటి 50 లక్షలు ఖర్చు చేశారు. అలాగే గాంధీ చౌక్ నుంచి సేవాలాల్ చౌక్ వరకు మూడు కోట్లతో సీసీరోడ్లు, లైట్లు, డివైడర్లు, నిర్మించడం కోసం పనులు జరుగుతున్నాయి. అలాగే నాలుగు పబ్లిక్ టాయిలెట్స్ కూడా నిర్మించారు. హైదరాబాద్ రోడ్డు పక్కన గ్రీనరీ అందమైన మొక్కలు నాటారు.

లక్షలు వెచ్చించి వాహనాల కొనుగోలు..

ఇంటింటి చెత్త సేకరణకు 12 ఆటోలకు రూ.30 లక్షలు, 2 ట్రాక్టర్లకు రూ.16 లక్షలు, ట్యాంకర్లకు రూ.14 లక్షలు, అంతిమయాత్ర వాహనానికి రూ.10 లక్షలు, స్వీపింగ్ మిషన్‌కు రూ.40 లక్షలు, జెసిబికి రూ.25 లక్షలు వెచ్చించి వాహనాలు కొనుగోలు చేశారు.

పట్టణంలో నాలుగు స్మశాన వాటికలకు ఐదెకరాలు కేటాయించారు. మహాప్రస్థానికి రెండు ఎకరాలు కేటాయించి రూ.50 లక్షలతో సీసీరోడ్డు నిర్మించారు. రూ.60లక్షలు వెచ్చించి ఐదెకరాల్లో డంపింగ్ యార్డు నిర్మించారు.

ప్రజలకు అందుబాటులో వైద్యం..

ప్రజ ఆరోగ్యం కోసం పట్టణంలో 100 పడకల ఆసుపత్రి నిర్మించారు. అలాగే రూ.12కోట్ల వ్యయంతో 50 పడకల మాతా శిశు ఆసుపత్రి కూడా నిర్మాణం జరుగు తున్నది. రూ.12 లక్షలతో బస్తి దావఖాన నిర్మించారు. 4 బస్తి సబ్ సెంటర్‌లను రూ.13 లక్షల ఖర్చుతో నిర్మించడం జరిగింది.

మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా జడ్పిహెచ్ఎస్ స్కూల్, గర్ల్స్ స్కూల్స్, బాయ్స్ స్కూల్, మార్వాడి గల్లి స్కూల్, నెహ్రూ నగర్ స్కూల్, మండల పరిషత్ స్కూల్ పాఠశాలల అభివృద్ధి కోసం రూ.11 కోట్లు నిధులు కేటాయించారు. పట్టణంలో లైబ్రరీ నిర్మాణానికి ర ఊ.50 లక్షలు ఖర్చు చేశారు. పచ్చదనం, నర్సరీల కోసం రూ.12 లక్షలు ఖర్చు చేశారు. క్రీడ మైదానం నిర్మించారు. కరోనా సమయంలో నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో ఉన్న 550 మంది చిరు వ్యాపారులకు ఒక్కొక్కరికి రూ.10,000 ఇచ్చి ఆదుకున్నారు.

ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్ చైర్‌పర్సన్ చొరవతో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంగా పనిచే యడంతో ఖేడ్‌ఉత్తమ మున్సిపాల్టీ అవార్డు కూడా దక్కించుకుంది.

ఖేడ్‌కు ఉత్తమ మున్సిపాల్టీ అవార్డు



నారాయణఖేడ్ మున్సిపాల్టీలో చేస్తున్న అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు గాను కలెక్టర్, మంత్రి హరీశ్‌రావు, సిడిఎంఏ అధికారులు నారాయణఖేడ్‌కు ఉత్తమ మున్సిపల్ అవార్డు కూడా ఇచ్చారు. అదేవిధంగా మున్సిపాల్టీకి అదనంగా రూ.10 కోట్ల నిధులను సీఎం కేటాయించారు. దీనితో పాటు మున్సిపల్ బిల్డింగ్‌కు రూ.2కోట్లు కేటాయించారు.

- రుబినా బేగం నజీబ్, మున్సిపల్ చైర్‌పర్సన్

జహీరాబాద్‌లో కాంగ్రెస్‌కు మరో కోలుకోలేని దెబ్బ

- నిన్న నరోత్తం.. నేడు జయపాల్‌రెడ్డి
- ఒకరు బీఆర్ఎస్‌లో.. మరొకరు బీజేపీలో చేరిక



నవతెలంగాణ-జహీరాబాద్

కాంగ్రెస్ పార్టీకి కంచు కోట అయిన జహీరాబాద్ నియోజ కవర్గంలో ఆ పార్టీ అది నాయకత్వ లోపం కారణంగా పునాదులు లేకుండా పోయే ప్రమాదంలో పడింది. టీపీసీసీ నాయకుడిగా పార్టీకి వివిధ సేవలం దించిన వై.నరోత్తం ఇటీవలే తన అనుచరులతో సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన విషయం తెలిసిందే. అయితే డీసీసీబీ మాజీ చైర్మెన్ ఎం.జయపాల్‌రెడ్డి కూడా శనివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో కేంద్ర మంత్రులు ప్రకాష్ జగదేక సమక్షంలో బీజేపీలో చేరారు. గత కొన్ని రోజులుగా వివిధ పార్టీ నాయకులతో చర్చలు జరిపిన జయపాల్‌రెడ్డి.. చివరికి బీజేపీలో చేరడం చర్చనీ యాంశంగా మారింది. జయపాల్‌రెడ్డి తండ్రి కీర్తిశేషులు బాగారెడ్డి జహీరాబాద్ నియోజకవర్గంలో ఎదురులేని నాయ కుడిగా ఎదిగి.. ఎమ్మెల్యేగా ఏడుసార్లు, ఎంపీగా నాలుగు సార్లు గెలుపొంది చరిత్రను సృష్టించారు. నాడు మెదక్ ఎంపీ స్థానానికి రాజీనామా చేసి అప్పటి ప్రధాని ఇందిరా గాంధీని పోటీ చేయించి భారీ మెజార్టీతో గెలిపించిన ఘనత కూడా బాగారెడ్డికే దక్కుతుంది. బాగారెడ్డి మరణానంతరం మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి కీర్తిశేషులు మహమ్మద్ ఫరీదోద్దీన్‌లు జయపాల్‌రెడ్డికి సముచిత స్థానం కల్పించేందుకు అన్ని విధాలా ప్రయ త్నించారు. డీసీసీబీ చైర్మెన్‌గా కూడా నియమించారు. తదు పరి జహీరాబాద్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడ్ కావడంతో.. గీతారెడ్డి జహీరాబాద్ నుంచి గెలుపొంది ఎమ్మెల్యేగా మంత్రిగా వివిధ హెూదాల్లో పనులు చేశారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ అభ్యర్థి మాణికరావు గెలుపొందారు. నాటి నుంచి గీతారెడ్డి జహీరాబాద్ నుంచి తన మకాంను హైదరాబాద్‌కు మార్చారు. జహీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అనుకున్న స్థాయిలో పెద్దదిక్కు ఎవరు కూడా లేకపోవడంతో ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు అయోమయానికి గురై వివిధ పార్టీల్లో చేరుతున్నారని విశ్లేషకులు తెలుపుతున్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో సుదీర్ఘ చరిత్ర ఉన్న బాగారెడ్డి కుటుంబం.. మరొకరికి అవకాశం లేకుండా కాంగ్రెస్ పార్టీలో పాలన కొనసాగించారు. కానీ అంతర్గత కుమ్ములాటలు, గ్రూపు తగాదాలతో పార్టీ పరిస్థితి చిన్నాభిన్నమైంది. జయపాల్‌రెడ్డి బీజేపీలో చేరడంతో జహీరాబాద్‌లోని ఆయన అనుచరులు, అభిమానులు అయో మయంలో పడ్డారు. వారందరిని కూడా బీజేపీలోనే చేరుస్తారనే ప్రచారం కొనసాగుతుంది.



బీసీ సంక్షేమానికి ఎమ్మెల్యే కృషి అభినందనీయం

నవతెలంగాణ-జహీరాబాద్

బీసీల సంక్షేమానికి ఎమ్మెల్యే మాణిక్‌రావు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయం అని పీఎంఆర్ సంస్థ చైర్మెన్ పులి మామిడి రాజు అన్నారు. క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మణిక్‌రావును ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, పిఎస్ఆర్ సంస్థ సభ్యులు, యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'నీలం ఆసుపత్రి' ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో 'నీలం ఆసుపత్రి'ని రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మెన్ మసీదుల్లా ఖాన్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్‌తో కలిసి ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆదివారం ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వంద పడకల ప్రభుత్వ వైద్యశాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దానికి తోడు మరో 50 పడకల మాతా శిశు సంక్షేమ కేంద్రం మంజూరు అయిందన్నారు. ఆ భవనం కూడా నిర్మాణంలో ఉందన్నారు. డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్ మాట్లాడుతూ.. జహీరాబాద్ అన్ని రంగాల్లో దినదినా అభివృద్ధి చెందుతున్నదని.. దీంతో కార్పొరేట్ వ్యాపార సంస్థలన్నీ జహీరాబాద్ వైపు చూస్తున్నాయన్నారు. కార్పొరేట్ సంస్థలు సిఎస్ఆర్ నిధులు జహీరాబాద్ అభివృ ద్ధికి కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ మాంకల్ సుభాష్, మాజీ ఆత్మ చైర్మెన్ విజయ కుమార్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సయ్యద్ మోహిఉద్దీన్, ఢిల్లీ వసంత్, వెంకటేశం, ప్రభు పటేల్, ఇజ్రాయేల్ బాబీ, సత్యం ముదిరాజ్, ముర్తుజా, జూబేర్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య జలాలతో చేపలు మృత్యువాత

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

గత వారం రోజులుగా కురుస్తున్న నేపథ్యంలో రసాయన పరిశ్రమలు వర్షపు నీటితో కలిపి రసాయన జలాలను విడుదల చేయడంతో గడ్డపోతారం గ్రామ పంచాయతీ పరిధిలోని అల్లినగర్ గ్రామంలో గల భామని కుంటలో చేపలు మృత్యువాత పడ్డాయి. మెట్రో కెం, మైలాన్ లాంటి రసాయన పరిశ్రమలు కాలుష్య జలాలను పరిశ్రమ ప్రహరికి రంధ్రం చేసి దిగువన ఉన్న ఈ కుంటలోకి యథేచ్చగా కాలుష్య జలాలను వదిలారు. దీంతో కుంటలోని చేపలు మృతువాత పడినట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అల్లినగర్ కాలుష్య జలాలు కలవని కుంట ఇదొక్కటేనని.. ఇక్కడ నీరు సైతం మంచిగా ఉండేదని, అలాంటిది కాలుష్య జలాలు యథేచ్ఛగా వదలడంతో.. అల్లినగర్ గ్రామానికి సరఫరా అయ్యే తాగునీరు కూడా కలుషితమవుతున్నదన్నారు. వర్షం వచ్చిందంటే చాలు కాలుష్య జలాలను వర్షపు నీటిలో కలిపి దిగువ ప్రాంతానికి వదలడం



పరిశ్రమలకు పరిపాటిగా మారిందన్నారు. గతేడాది కూడా ఇలాగే చేశారని.. ఇప్పుడు ఇదే తంతు కొనసాగిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి వ్యర్థ జలాలు, వాయు కాలుష్యాల నుంచి అల్లినగర్ గ్రామాన్ని కాపాడాలని స్థాని కులు కోరారు. ఘటనా స్థలాన్ని గ్రామ వార్డు సభ్యులు వీరేశం గౌడ్, గ్రామస్తులు, నాయకులు కలిసి పరిశీలించారు.

నల్లవాగు ప్రాజెక్టు నుంచి నీటి విడుదల

నవతెలంగాణ-కల్హేర్

వర్షాకాలం పంట సాగుకోసం సిర్గాపూర్ మండలంలోని నల్లవాగు సుల్తానాబాద్ ప్రాజెక్టు నుంచి ఎడమ, కుడి కాలువల ద్వారా సాగు నీటిని ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆదివారం విడుదల చేశారు. అంతకుముందు గంగమ్మకు పూజలు నిర్వహించి ప్రాజెక్టులోకి తెప్పని వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అన్నారు. గత వారం రోజుల పాటు కురిసిన వర్షాలకు ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1493 అడుగులకు నీరు చేరింది. ప్రాజెక్ట్‌లో పూర్తిస్థాయి నీరు ఉన్నందన 6000 పై చిలుకు ఎకరాలకు వర్షాకాలంలో పంటల సాగుకు గాను నీరందించాలనే ఉద్దేశంతో నీటిని విడుదల చేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రాజెక్ట్‌లు నిర్మించి ఏడాదికి రెండు పంటలు పండించే అవకాశం కల్పించారన్నారు. అంతేకాకుండా ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతుకు భరోసానిస్తున్న దన్నారు. కాగా రైతులు



ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటిని వినియోగించుకొని పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జార మహిపాల్ రెడ్డి, జెడ్పీటీసీ రాఘవ రెడ్డి, నియోజకవర్గ ఆత్మ చైర్మెన్ రామ్ సింగ్, మండల కోఆప్షన్ సభ్యులు గని, ఖేడ్ మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్ రావు పాటిల్, ఖేడ్ ఎంపీపీ తనయులు రమేష్ చౌహన్, స్థానిక గ్రామ సర్పంచ్ గంగమని నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య అన్నారు. సీఐటీయూ జిల్లా నాయకత్వ శిక్షణా తరగతుల్లో భాగంగా మూడోరోజు రాజయ్య మాట్లాడుతూ.. గత 24 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోవడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. బిల్ కలెక్టర్, కారోబార్ సహాయ కార్యదర్శి గుర్తించాలన్నారు. ఈఎస్ఐ పీఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలతో సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పరిష్కరించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నదన్నారు. వెంటనే కార్మికుల సమ స్యలు పరిష్కరించాలని.. లేని యెడల పోరాటం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లేష్, సాయిలు, నాయకులు పాండు రంగా రెడ్డి, యాదగిరి, ప్రవీణ్, మహిపాల్, బాబురావు, ప్రసన్న రావు, వెంకట్రెడ్డి, సంతోష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

శ్రావణమాసం సందర్భంగా బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని బి.సి కాలనీలో ఆదివారం బోనాల వేడుకలను నిర్వహి ంచారు. బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీ.ఎం కేసీఆర్ హయాంలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం లభించిందన్నారు. బోనాల పండుగను రాష్ట్ర పండుగగా జరుపుతున్నారన్నారు. అనంతరం కౌన్సిలర్ చంద్రారెడ్డిని స్థానికులు ఘనంగా సన్మానించారు. బోనాల ఉత్స వాల్లో కాలనీ మహిళలు పెద్ద ఎత్తున బోనాలను నెత్తిన ఎత్తుకొని డప్పుచప్పుళ్ల మధ్య ర్యాలీగా ఆలయానికి తరలివచ్చారు. పోచమ్మ



అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సత్యనారాయణ, బాలయ్య, నాగరాజు, సహదేవ్, రాములు, వెంకట్, రమేష్, చంద్రయ్య, సందీప్, రాజశేఖర్, నాని, శైలేష్, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక మొహరం

నవతెలంగాణ-జిన్నారం

మొహరం పండుగ త్యాగానికి, ఐక్యతకు, మత సామరస్యానికి ప్రతీక అని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మొహరం వేడుకల సందర్భంగా జిన్నారం మండలం నల్తూర్ గ్రామంలోని పీర్లను దర్శించుకుని దట్టీలను సమర్పించారు. అనంతరం మత పెద్దలు కాటా శ్రీనివాస్ గౌడ్ బృందాన్ని శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్తూరులో పీర్ల పండుగను ఆనందంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కూడా మొహరం



పండుగను జరిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, ఎంపీటీసీలు సురభి నాగేందర్ గౌడ్, బొరెడ జనాబాయి, గోవర్ధన్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, ఉపసర్పంచ్ రమేష్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ముదిరాజ్ సంఘం రౌండ్ టేబుల్ సమావేశం



నవతెలంగాణ-పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేటలో మండల ముదిరాజ్ సంఘం రౌండ్ టేబుల్ సమావేశం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముదిరాజ్ సమాజం స్థితిగతులపైన, రాజకీయ భవిష్యత్తుపై, తదుపరి కార్యాచరణపై చర్చించడం జరిగింది. అదేవిధంగా ఆగస్టు 6 వ తేదీన పాపన్నపేట మండల ముదిరాజ్ యువజన సంఘం కమిటీ ఎంపిక ఉంటుందని మండల అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షులు నీరుడి సత్యనారాయణ ముదిరాజ్, సొంగ దుర్గయ్య, నిమ్మలగారి నారాయణ, బుడిమే సత్య నారాయణ, కొత్తూరి శ్రీనివాస్, పోచన్నోల్ల గణేశ్, మాదగల్ల కిష్టయ్య, చిన్న బాయన్నోళ్ళ దుర్గయ్య, కోరబోయిన నర్సింలు, కనుకంటి విటల్, రేశబోయిన వెంకటేశం, చింతకుంట చంద్రయ్య పుట్టి ఎల్లయ్య పుట్టల మల్లేశం, ముచ్చ సాయిలు, పసికె సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ 3
నవతెలంగాణ
సోమవారం 31 జులై 2023

రెండవ రోజు కార్మికుల ధర్నా



మద్దతు తెలిపిన అఖిలపక్ష నాయకులు

నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండలం కేంద్రంలోని నోబెల్ టెక్ పీట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ముందు ఆదివారం రెండవ రోజు కార్మికులు ధర్నా నిర్వహించారు ధర్నాకు మద్దతుగా గ్రామ మాజీ సర్పంచ్ చిట్టి మిల నాగరాజు ఎమ్మార్పీఎస్ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు మఠం పవన్ ముక్క దశరథ ముక్క యాదగిరి తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు నాయకులు మాట్లాడారు. కంపెనీ యజమాన్యం నిర్లక్ష్యం వీడాలని తక్షణమే కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్మికులకు న్యాయం జరిగే వరకూ ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు.

నార్లాపూర్‌లో హెల్త్ క్యాంపు

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో ఆదివారం ప్రాథమిక పాఠశాలలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్ మహేష్ మాట్లాడుతూ ప్రతి రోజు కార్మికులు పనిచేస్తారని వారి ఆరోగ్యాన్ని వారు సరిగ్గా పట్టించుకోరనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐడీ కార్డు కలిగి ఉన్న ప్రతి కార్మికునికి రక్త పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో క్యాంపులు నిర్వహిస్తామన్నారు. బీపీ, షుగర్, థైరాయిడ్, కిడ్నీలు, గుండె సంబంధించిన వ్యాధులు, అన్ని పరీక్షలను చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క కార్మికుడు ఐడి కార్డు తీసుకొని తమ ఆరోగ్య విషయంలో హెల్త్ క్యాంపులో చూపించుకోవాలన్నారు. 20 నుంచి 30 టెస్టులు చేయబడతాయని సి విటమిన్, బి విటమిన్ , డి విటమిన్, కొలెస్ట్రాల్ ఎక్కువ ఉన్నట్లయితే, పొటాషియం ఏదైనా లోపాలు ఉంటే టెస్టులు చేసి వెంటనే పై అధికారులకు రిపోర్ట్ చేస్తామన్నారు.

నోరు మూసుకొని పంచాయతీ కార్మికుల నిరసన



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం మనోహరాబాద్ మండల పంచాయతీ కార్మికులు తమ నిరసనను వినూత్న రీతిలో తెలిపారు. తాము గత 25 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని, అందుకు నిరసిస్తూ తాము ఎన్ని నిరసనలు చేపట్టినా పెదవి విప్పకుండా ప్రభుత్వం ఉంటున్నందుకు నిరసనగా వారు తమ నోరు చేతితో మూసుకొని నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్, మండల అధ్యక్షులు వీరేష్ స్వామి అంజయ్య శ్రీకాంత్ సత్యనారాయణ నరసమ్మ దేవమ్మ శోభా లక్ష్మి మైసమ్మ శాంతమ్మ శ్యామల కవిత చిలకమ్మా తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక బీజేపీ ఎమ్మెల్యేను విమర్శించొద్దు

నవతెలంగాణ-చేగుంట



గజ్వేల్లి, సిరిసిల్ల, సిద్దిపేట, నియోజకవర్గాలకు ఎంపీ సొంత నిధులు పెట్టారని, దుబ్బాకకు నిధులు ఎక్కడ కేటాయించలేదని, మెదక్ పార్లమెంట జాయింట్ కన్వీనర్ సంతోష్ కుమార్, మండల అధ్యక్షులు భూపాల్ అన్నారు. చేగుంట మండలం ఐబి గెస్ట్ హౌస్‌లో ఆదివారం బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం చేగుంటలో మెదక్ పార్లమెంటు సభ్యులు పర్యటన చేసి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావుపై అభివృద్ధి చేయలేదని ఆరోపణలు చేయడం సరైనది కాదన్నారు. దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి ఉన్నప్పుడు ఒక్కసారి కూడా దుబ్బాకను చూడని ఎంపీ ఇప్పుడు భూతద్దంలో పెట్టి చూస్తున్నాడు ఎందుకన్నారు. గెలిచిన 8 ఏళ్లలో ఎన్ని కోట్లు దుబ్బాకకు పెట్టారన్నారు. ఒకవేళ నియోజకవర్గానికి డబ్బులు ఖర్చు చేస్తే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గొల్లపల్లి సర్పంచ్ ఎల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచులు గెలిచి ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, చేసిన పనులకు ఇప్పటివరకు బిల్లును చెల్లించకపోవడంతో పలువురు సర్పంచులు ఆత్మహత్యలతో పాటు, తమకున్న ఆస్తులను అమ్ముకున్నారన్నారు. మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావును విమర్శిస్తే ఊరుకునేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక కోకన్వీనర్ గోవింద్ కృష్ణ, మాజీ సర్పంచ్ బాలచందర్,మాజీ ఎంపీటీసీ హరి శంకర్, పట్టణ అధ్యక్షులు సాయిరాజ్, మకరాజుపేట మాజీ సర్పంచ్ రఘువీర్రావు పాల్గొన్నారు.

నిజాంపేట జెడ్పీటీసీని కలిసిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-నిజాంపేట



మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆదేశానుసారం రామాయం పేట నిజాంపేట బీజేపీ నాయకులు జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్‌ను పార్టీలోకి ఆహ్వానించడానికి కలవడం జరిగింది. జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ బీసీ అనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పార్టీ ఆయనను అణగదొక్కిందని, నియోజకవర్గ అభివృద్ధి రామాయంపేట్ రెవిన్యూ డివిజన్ నిజాంపేట మండల అభివృద్ధి విషయంలో మాట్లాడినందుకు ఆయనను పార్టీలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అవమానపరిచే విధంగా వ్యవహరించారన్నారు. నిజాంపేట మండల బీజేపీ అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ విజయ్ కుమార్ బీజేపీలోకి వచ్చినట్లయితే సముచిత స్థానం కల్పిస్తామని ఆయనతో ఉండి పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అందుకు జెడ్పీటీసీ విజయకుమార్ స్పందిస్తూ త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణ అధ్యక్షులు శంకర్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి మహంకాళి నరేష్, ఆకుల రమేష్ , చేరివిరాల చంద్రశేఖర్, పోచమ్మల శ్రీనివాస్, చింతల శేఖర్, గరుగుల శ్రీనివాస్ ,జాల పోచయ్య ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

కృష్ణ గౌడ్‌ను సన్మానించిన గౌడ సంఘం



నవతెలంగాణ-వెల్దుర్తి : సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర రచించిన ఇమ్మనగారి కృష్ణ గౌడ్‌ను ఆదివారం మండల కేంద్రంలో ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో గౌడ సంఘం పెద్దలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు మండల కేంద్రంలో ఉన్న ప్రముఖ వైద్యుడు నాల చెరువు వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్‌తో పాటు మరో కొంతమందితో కలిసి శాలువలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఇమ్మన్నగారి గారి కృష్ణ గౌడ్ మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌడ కులానికి కాకుండా బహుజన నాయకులు బహుజనులకు రాజ్యాధికారం రావాలని ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటయ్య సాహితి కళా సమితి అవార్డు అందుకున్న సందర్భంగా ఆయనను కూడా సన్మానించారు ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ నల్లచెరువు కృష్ణ గౌడ్ శివ గౌడ్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ సంజీవ్ గౌడ్ జగ్గముత్తా గౌడ్ జగ్గశంకర్ గౌడ్ రమేష్ గౌడ్ బిక్షపతి గౌడ్ దేవేందర్ గౌడ్ చంద్రశేఖర్ గౌడ్ అశోక్ గౌడ్ పాల్గొన్నారు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

లైన్స్ క్లబ్ చైర్మన్ సంగమేశ్వర్ పటేల్

నవతెలంగాణ-రేగోడు

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు రేగోడు లైన్స్ క్లబ్ చైర్మన్ సంగమేశ్వర్ పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాపూరావు జన్మదిన సందర్భంగా రేగోడు లైన్స్ క్లబ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు రేగోడ్ మండల లైన్స్ క్లబ్ చైర్మన్ సంగమేశ్వర్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ రేగోడు మండల ప్రధాన కార్యదర్శి చోటు బాయ్, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రాచప్ప పటేల్, సంగ్యా నాయక్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

నార్లాపూర్‌లో మల్లన్న సాగర్ కాల్వ కల్వర్టును నిర్మించాలి



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామ శివారులో మల్లన్న సాగర్ కాల్వ పనులను వెంటనే నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కాల్వ పనులు మొదలుపెట్టి దాదాపు 4 సంవత్సరాలు అవుతున్నప్పటికీ కాల్వ పనులు పూర్తి కావడం లేదన్నారు. నార్లాపూర్ గ్రామ శివారులో రహదారిని తవ్వి కల్వర్టు కడతామని రెండు సంవత్సరాల నుంచి కల్వర్టులు కట్టకపోవడంతో వచ్చి పోయే ప్రయాణికులకు రైతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఎన్నిసార్లు కాంట్రాక్టర్లకు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయిందన్నారు. కాంట్రాక్టర్లను వివరణ కోరగా చేపట్టిన కాల్వ పనులకు బిల్లులు రాకపోవడంతో పనులు ఆలస్యమవుతున్నాయన్నారు. ఏది ఏమైనప్పటికీ అధికారులు వెంటనే స్పందించి నార్లాపూర్ కల్వర్టు పనులను మొదలుపెట్టి ప్రయాణికులకు రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి.

కల్వర్టు పనులు చేపట్టాలి

రైతు మిరుదొడ్డి కుమార్, నార్లాపూర్ గ్రామం1



నార్లాపూర్ గ్రామ శివారులోని ఎర్రకుంట వద్ద నిర్మిస్తున్న కల్వర్టు పనులను వెంటనే మొదలు పెట్టాలని కాంట్రాక్టర్లకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. రోడ్డు తవ్వి సగం పనులు పూర్తి చేసి మధ్యంతరంగా పనులు ఆపివేయడం జరిగింది. తిరిగి వెంటనే పనులు చేపట్టాలని కోరుకుంటున్నాను.

వందల సంఖ్యలో వాహనాలు నడుస్తాయి

రైతు, కొత్త కాపు వెంకటరెడ్డి నార్లాపూర్ గ్రామం 3



నిజాంపేట మండలం నుంచి పుల్ మామిడి, దౌల్తాబాద్, గజ్వేల్, హైదరాబాద్ నిత్యం వందల సంఖ్యలో వాహనాలు నడుస్తుంటాయి. ఈ కల్వర్టు పూర్తిగా నిర్మించలేక ఎంతో మంది ప్రమాదాలకు గురవుతున్నారు. బీటీ రోడ్డు మాత్రం హైవే రోడ్డు కానీ కల్వర్టు సగం పనులు చేసి మధ్యలో పనులు ఆపివేయడంతో వచ్చే వాహనాలు కూడా సరిగా రావడం లేదు. ప్రయాణికులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. అధికారులు కాంట్రాక్టర్లు స్పందించి వెంటనే కల్వర్టు పనులు మొదలు పెట్టాలి.

మొక్కల పెంపకంపై అవగాహన ఉండాలి

జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

నవతెలంగాణ -తూప్రాన్ రూరల్/మనోహరాబాద్





విద్యార్థి దశ నుంచే ప్రకృతి పరిరక్షణ మొక్కల పెంపకంపై అవగాహన కలిగి ఉండాలని జీఎంఆర్ హైవేస్ మేనేజర్ లక్ష్మణరావు పేర్కొన్నారు ఆదివారం మనోహరబాద్ మండల పరిధిలోని కుచారం జీఎంఆర్ కమ్యూనిటీ లైబ్రరీలో ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, జి.యం.ఆర్ పోచంపల్లి ఎక్స్ ప్రెస్ హైవే లిమిటెడ్, నేచర్ యుత్ ఐకాన్ వారు ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ ప్రకృతి పరిరక్షణ మీద విద్యార్థులకు, యువకులకు వ్యాస రచన, ఉపన్యాసం, చిత్రలేఖనం మొదలైన పోటీలు నిర్వహించి విజేతలకు జి.యం.ఆర్ హైవే మేనేజర్ లక్ష్మణారావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం కూచరంలోని యూత్ బిల్డింగ్ వద్ద జీఎంఆర్ సిబ్బంది, నేచరు ఐకాన్ యూత్ సభ్యులు, లైబ్రరీ సభ్యులు, అందరు కలసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జి.యం.ఆర్ వరలక్ష్మి కో ఆర్డినేటర్ శ్రీనివాస్, రక్ష సెక్యూరిటీ ఇంచార్జ్ వెంకటపతిరాజు, రక్ష సిబ్బంది సుందర్ రావు, కమ్యూనిటీ లైబ్రరీ అసిస్టెంట్ సాయి కిరణ్, నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు, గ్రామ విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మామిడి మోహన్ రెడ్డి

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలంలోని మక్కరాజ్ పేట గ్రామానికి చెందిన బాబూపటేల్ శనివారం గుండె పోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మామిడి మోహన్‌రెడ్డి ఆదివారం బాబూ పటేల్ పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనారోగ్యంతో బాధపడుతున్న నరసింహారెడ్డి కుటుంబాన్ని, కొన్ని రోజుల క్రితం చనిపోయిన రేణుక భర్త కుమారుడిని, అలాగే చందాయిపేట గ్రామంలో చిన్న మల్లయ్య అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని , సౌజన్యను వారి కుటుంబ సభ్యులను, చేగుంట ఉమ్మడి మండలం పోతాన్ పల్లి గ్రామంలో మరణించిన అంతమ్మ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా వారి కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మక్కా రాజుపేట సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ శంకర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ యాదవ రెడ్డి, ఎంపీటీసీ బండి కవిత విశ్వం, మండల్ సమన్వయ సమితి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు జింక శ్రీనివాస్, డైరెక్టర్ సిద్ధి రాములు, మండలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆశాజ్యోతి చిన్నారులకు నిత్యావసర వస్తువులు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



స్నేహానికన్న మిన్న లోకాన ఏది లేదని ఎంపీపీ పాండు గౌడ్ అన్నారు. ఆదివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ఆశాజ్యోతి కేంద్రంలో మర్కుక్ మండల ఎంపీపీ పాండు గౌడ్, వారి మిత్రబృందం ఆధ్వర్యంలో చిన్నారులకు నిత్యావసర వస్తువులను అందజేశారు. అనంతరం మూడు క్వింటాళ్ల సన్న బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని ఈ సహాయాన్ని చేయడం జరిగిందన్నారు. పాములపర్తికి చెందిన మిత్ర బృందం ఆధ్వర్యంలో మానవ సేవే మాధవ సేవ అని ఆశాజ్యోతి కేంద్రంలో తమ వంతు సహాయంగా బియ్యం , నిత్యావసర సరుకులు, కొంత ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. మిత్ర బృందం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మానవ జీవితంలో స్నేహానికి గొప్ప విలువ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బాలకృష్ణ గౌడ్, నాయకులు నరేందర్ రెడ్డి, తాండా స్వామి గౌడ్, కిష్టా గౌడ్, ప్రభాకర్, శ్రీనివాస్, అజయ్, బోయిని లక్ష్మణ్, నరిగే శ్రీనివాస్, తాడురి స్వామి గౌడ్, బోయిని మల్లేష్, కనకయ్య, శెమ్మని భాస్కర్, ఆశాజ్యోతి పాస్టర్, సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల పుస్తకం నిర్వహించడం అభినందనీయం

నవ తెలంగాణ-సిద్దిపేట



18 వ వార్డు ఆఫీసులో ప్రజల సమస్యలను తెలిపే విధంగా, ఆ సమస్య పరిష్కారం అయ్యిందా లేదా తెలుసుకోవడం కోసం ఫిర్యాదుల పుస్తకం ఉంచడం అభినందనీయమని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు వార్డు కౌన్సిలర్‌ను అభినందించారు. ఆదివారం 18వ వార్డుకు మంత్రి రాగా, వార్డు ఆఫీసులో ఉన్న ఫిర్యాదుల పుస్తకాన్ని ఆయన పరిశీలించారు. మంత్రిని ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు బీఆర్ఎస్ నాయకులు శేఖర్, అంజి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోతే మల్లికార్జున్, యూత్ అధ్యక్షుడు గొలుసుల హనుమంతు, వార్డు అధ్యక్షుడు రాజేష్, బాలు, బొంపల్లి కర్ణాకర్, బొమ్మల శీను, కిరణా షాప్ శీను, కాల్వ శీను, డిష్ తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, ఉమాకర్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ సేవలు అభినందనీయం

జెడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా శర్మ

నవ తెలంగాణ-సిద్దిపేట



పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, లయన్స్ క్లబ్ వివిధ రంగాల్లో చేపట్టిన సేవా కార్యక్రమాలు తోడవడం అభినందనీయమని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వేలేటి రోజా శర్మ అన్నారు. ఆదివారం లయన్స్ భవన్‌లో 2023-24 సంవత్సరానికి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్య, వైద్యం, సామాజిక సేవ తదితర రంగాల్లో లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలు దర్శనీయమన్నారు. సిద్దిపేట లయన్స్ క్లబ్‌కు మహిళా కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం శుభ సూచకమన్నారు. సిద్దిపేట లయన్స్ క్లబ్ అధ్యక్షురాలిగా జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా నిర్మల రాణి, కోశాధికారిగా సుధలను క్లబ్ కమిటీలచే ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సూర్యారాజ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ గవర్నర్-2 అమర్నాథరావు, లైన్స్ క్లబ్ ప్రతినిధులు ప్రవీణ్, పద్మావతి, రాధాకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్, శ్రీధర్, సుజాత, గంప రమేశ్, వినోద్ మోదాని, రవీందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తెగిపోయిన రోడ్డుకు మరమ్మతులు చేయాలి

కోఆపరేటివ్ సొసైటీ జిల్లా డైరెక్టర్ యాదగిరి

నవతెలంగాణ-మద్దూరు



ఇటీవల కురిసిన వర్షాలకు వల్లంపట్ల, ఉప్పరోని గడ్డ గ్రామాల మధ్యలో ఉన్న బీటీ రోడ్డు పూర్తిగా కొట్టుకపోయిందని వెంటనే ఆ రోడ్డుకు మరమ్మతులు చేసి బ్రిడ్జి నిర్మించాలని సిద్దిపేట జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ ఆలేటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు సుమారు 8 సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం వర్షాలకు తెగిపోవడంతో.చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు రైతులకు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. గత వారం రోజుల క్రితం కురిసిన వర్షాలకు మళ్లీ రోడ్డు తెగిపోవడంతో ప్రజలు రైతులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రతి సంవత్సరం వర్షాలకు రోడ్డు తెగిపోవడంతో అనేకమార్లు జిల్లా అధికారులకు దరఖాస్తులు పెట్టామని, అయినా మరమ్మతులు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ రాకేష్ రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్ల బరువు కాదు బహుమానం

నవతెలంగాణ-దౌల్తాబాద్



ఆడపిల్ల బరువు కాదని, ఆడపిల్ల కుటుంబానికి బహుమానం అని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అన్నారు. మండలంలోని శేరిపల్లి బందారం గ్రామానికి చెందిన నేరెళ్ల దేవేందర్, మేఘన దంపతులకు ఆడబిడ్డ జన్మించిన విషయం తెలుసుకుని కార్తీకగౌడ్ టీం కార్తీక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంద్రమ్మ తోబుట్టును అందజేశారు. ఆడబిడ్డకు బేబీ కిట్, బేబీ డ్రెస్, రూ.5 వేల పోస్టల్ ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నల్ శ్రీనివాసరావు, సత్తు అశోక్ రెడ్డి, కొత్త దేవి రెడ్డి దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఐరేని సాయితేజ గౌడ్, ఎల్లంలు పాల్గొన్నారు.

దివంగత జర్నలిస్ట్ కుటుంబానికి చేయూత నిచ్చిన డాక్టర్ వైద్యనాథ్

నవతెలంగాణ-టేక్మాల్



మెదక్ జిల్లా టేక్మాల్‌లో ఒక దినపత్రికలో పనిచేసిన పిండి లింగం అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. ప్రముఖ సామాజికవేత్త, టీజీవో జిల్లా అధ్యక్షులు, జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్ ఆదివారం పిండి లింగం కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

బాబూ పటేల్ మృతదేహానికి ఎంపీ నివాళులు

నవ తెలంగాణ- చేగుంట



చేగుంట మండలం మక్క రాజుపేట గ్రామంలో సీనియర్ మైనార్టీ నాయకులు బాబూ పటేల్ శనివారం సాయంత్రం గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదివారం ఉదయం మక్క రాజుపేటకు వెళ్లి బాబూపటేల్ మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబూ పటేల్ మరణించడం బీఆర్ఎస్‌కుతీరని లోటని, ఆయన పార్టీ కోసం ఎంతో కష్టపడ్డాడని, ఆయనకు ఆత్మ శాంతి చేకూరాలని కోరుకుంటూ ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీనివాస్, మండల మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అలీ, సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు విశ్వేశ్వర్, బుడ్డ భాగ్యరాజు,దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్



నవ తెలంగాణ-నర్సాపూర్

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటుందని పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ సమక్షంలో నర్సాపూర్ పట్టణానికి చెందిన పలువురు ముస్లిం నాయకులు, యువకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి గాలి అనిల్ కుమార్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుల మతాలకతీతంగా సోదర భావంతో అందరితో కలిసిపోయే పార్టీ అని ఆయన గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులే ఉన్నాయి తప్ప బీఆర్ఎస్ పార్టీ పాలనలో అభివృద్ధి మొత్తం శూన్యమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందేనని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు చూసి ప్రజలు మైనార్టీ వర్గాలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని .దీనితో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారం చేపడుతున్నట్లు ఆయన ధీమా వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశం, పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నాయకులు శ్రీశైలం యాదవ్, రిజ్వాన్, రషీద్ ,ఉదయ్ శివకుమార్ ,నర్సింలు, నందు, నర్సింగరావు, మణిదీప్, లింగం,, తదితరులు ఉన్నారు.

బోనాలు ఉత్సవాల్లో పాల్గొన్న పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో ఆరెగూడెం గ్రామంలో ఆదివారం దుర్గమ్మ పోచమ్మ దేవతలకు బోనాల ఉత్సవాలు గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు బోనాలు ప్రతి ఏటా నిర్వహించడం శుభ పరిణామమన్నారు. అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. నియోజకవర్గంలో ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో అమ్మవార్లకు బోనాల ఉత్సవాలు నిర్వహిస్తుంటే ఇంటిల్లిపాదులను కాపాడి సుఖ సంతోషాలతో ఉండడానికి అమ్మవారి కటాక్షం ఉంటుందన్నారు. ఈ ఏడాది వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు, సుఖ సంతోషాలతో విరజిల్లే విధంగా అమ్మవారి కటాక్షం ఉంటుందన్నారు. అమ్మవారి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్, పీసీసీ ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశం, పీఎసీఎస్ డైరెక్టర్ కృష్ణ గౌడ్ , మాజీ సర్పంచ్ దుర్గ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ గౌడ్, కృష్ణ మహేందర్ గ్రామ అధ్యక్షుడు శేఖర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

ట్రస్మా నూతన జిల్లా అధ్యక్షుడిగా జగ్గు మల్లారెడ్డి



నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ట్రస్మా (తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) నూతన అధ్యక్షునిగా జగ్గు మల్లారెడ్డి ఐదవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శిగా గోవిందారం సంపత్ కుమార్, కోశాధికారిగా పబ్బతి భగవాన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా కృష్ణమాచారి, వైస్ ప్రెసిడెంట్ గా మిద్దె రమేష్, ఘనగోని శ్రీకాంత్ గౌడ్ ఎన్నికయ్యారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని, అందుకు ప్రతి యాజమాన్య సంఘ సభ్యుని సహకారం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ఎన్నికల అధికారి హనుమంత రెడ్డి, ప్రతినిధులు సిహెచ్ సత్యం, కే సంతోష్ కుమార్, మహమ్మద్ సికిందర్ ,రవీందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బాలకృష్ణ, సంతోష్ కుమార్, పవన్ రెడ్డి, అజీముద్దీన్, దాచావరం సంతోష్, సయ్యద్ అహ్మద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు హలో మాదిగ చలో హైదరాబాద్



నవతెలంగాణ-నంగునూరు : ఎస్సీ వర్గీకరణపై కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు చేపట్టిన హలో మాదిగ చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నంగునూరు మండల ఇంచార్జి కందికట్ల రాజు మాదిగ కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మాదిగల విశ్వరూప మహాసభ ఆగస్టు రెండో వారంలో జరుగుతుందన్నారు. మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో కుల పెద్దలను కలిశామన్నారు. ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్‌లో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. దండోరా ఉద్యమం చేపట్టి 29 సంవత్సరాలు అవుతుందని అప్పటి ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ కార్డు వచ్చిందన్నారు. మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమేనని అన్ని కులాల వారికి ఉపయోగపడిందన్నారు. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ తృతీయ దశలో ఉందని కేంద్ర ప్రభుత్వంతోని తాడోపేడో తేల్చుకోవడానికి సిద్ధం కావాలన్నారు. కేంద్రంపై మన పోరాటాన్ని, ఉద్యమాన్ని చూపించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ నాయకులు దస్తగిరి మాదిగ, భూపతి మాదిగ, రాములు మాదిగ, పరుశరాములు మాదిగ పాల్గొన్నారు.

మర్కుక్ ఎస్సైగా డి.శంకర్



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ నూతన ఎస్ఐగా డి.శంకర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన హరీష్ మెదక్ జిల్లా చేగుంట మండలానికి బదిలీపై వెళ్లారు. కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలో విధులు నిర్వహించిన డి.శంకర్ బదిలీలో భాగంగా మర్కుక్ ఎస్ఐగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్కుక్ మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ప్రజలంతా స్నేహపూరిత వాతావరణంలో మెలగాలని సూచించారు.

ప్రమాదవశాత్తు నీట మునిగి రైతు మృతి



నవతెలంగాణ-చేర్యాల

ప్రమాదవశాత్తు నీట మునిగి రైతు మృతి చెందిన సంఘటన ఆదివారం చేర్యాల పట్టణంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... చేర్యాల పట్టణంలోని వెలుగలవారి కాలనీకి చెందిన రైతు వెలుగల చిన్న కిష్టయ్య (57) పొలం పెద్దచెరువుకు ఆనుకుని ఉంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అతని వ్యవసాయ భూమిలో ఉన్న బోరు స్టార్టర్ వర్షపు నీటిలో మునిగిపోయింది. దాన్ని సరి చేసేందుకు పొలంలోకి దిగిన రైతు కాలు జారీ నీట మునిగి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి



నవతెలంగాణ-నంగునూరు

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం నంగునూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత రెండు రోజుల క్రితం కేంద్రమంత్రి ఎ.నారాయణస్వామి ఎస్సీ వర్గీకరణ బిల్లు సాధ్యం కాదని పార్లమెంట్ సభలో మాట్లాడడం ఆయన ద్వంద వైఖరికి నిదర్శనమని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో తీర్మానం చేయించి పంపించాడన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగ జాతిని ఓకే తాటిపైకి తీసుకువచ్చి మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నర్సింలు, కందికట్ల కిషన్, నాగిళ్ల రవీందర్, దేవులపల్లి నరసింహ్మా, దేవులపల్లి నితిన్, దేవులపల్లి కృష్ణ,దమ్మగళ్ళ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.


పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.



నవతెలంగాణ-తొగుట

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సొసైటీ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి, సర్పంచ్ గంగ నిగల్ల మల్లయ్యలు సూచించారు. ఆదివారం మండల పరిధిలోని గుడికందుల గ్రామంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామంలోని విధులలో పిచ్చి మొక్కలు భారీగా పెరగడంతో దోమలు పెరిగి ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. స్పందించిన సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి స్వయంగా వీధులలో తిరుగుతూ గడ్డి మందు పిచికారి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. గత 25 రోజు లుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె బాట పట్టడంతో వీధులలో చెత్త, పిచ్చి మొక్కలు పేరు కు పోయాయన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి సమ్మె విరమించి వెంటనే వీధులలో చేరాలని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సూచించారని గుర్తు చేశారు. మంత్రి సూచన మేరకు సఫాయి కార్మికులు విధుల్లో చేరాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాల నుంచి రక్షించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో బైరా రెడ్డి, గ్రామపంచాయతీ తాత్కాలిక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వార్డు ప్రజలకు మొక్కల పంపిణీ



నవ తెలంగాణ-సిద్దిపేట

పట్టణ మున్సిపల్ 23వ వార్డులో ఆదివారం మొక్కలను స్థానిక వార్డు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు ప్రారంభించారని, మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు ప్రోత్సాహంతో తమ వార్డు పరిధిలో మొక్కల పెంపకాన్ని విస్తృతంగా చేపట్టాలనే సంకల్పంతో మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజబోయిన యాదగిరి, దయాకర్, ఆర్పి లావణ్య, వార్డ్ ఆఫీసర్ రవి, జవాన్ రాజేష్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తాం



నవతెలంగాణ-గజ్వేల్

అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా తెలంగాణ రక్షణ సమితి పని చేస్తుందని తెలంగాణ రక్షణ సమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సిలివేరి ఇంద్రగౌడ్ అన్నారు. ఆదివారం ప్రజ్ఞాపూర్ హరిత హోటల్ వద్ద గజ్వేల్‌కు చెందిన యువకులు తెలంగాణ రక్షణ సమితిలో చేరిన సందర్భంగా వారికి తెలంగాణ రక్షణ సమితి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువ నాయకుడు అక్బర్‌కు తెలంగాణ రక్షణ సమితి మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పజెప్పారు. ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ తనకు తెలంగాణ రక్షణ సమితి గజ్వేల్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రక్షణ సమితి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నిరంజన్, నవీన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు వరం లాంటిది సీఎంఆర్ఎఫ్



నవ తెలంగాణ-మిరుదొడ్డి

పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం అక్బర్ పేట భూంపల్లి మండలం మోతే గ్రామంలో దుంపగడ్డ స్వామి, దావత్ లావణ్యలకు రూ.74 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందని తెలిపారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం అందే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు ఎస్ చంద్రం, కమ్మరిరవి ఎల్లారెడ్డి. ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్



ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు వరంలా మారిందని సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు అప్పాల ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం మర్కుక్ మండలం వరదరాజ పూర్ గ్రామానికి చెందిన బొల్లా వంశీకి రూ.66 వేలు, కదారి పాపవ్వకు రూ. 30 వేలు, అతని సాయి వినయ్ రూ. 48,500 వేల సీఎం సహాయ నిధి చెక్కులను గ్రామ వార్డు సభ్యులతో కలిసి బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నగేష్, అశోక్, గ్రామ బీఆర్ఎస్ నాయకులు సాయికిరణ్, నర్సింలు, ఎల్లం,రాజు,తదితరులున్నారు.

రైతుబీమా తరహాలో కార్మికబీమా

- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు
- లక్షన్నర నుంచి రూ.3 లక్షలకు బీమా పెంపు
- కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డితో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి













నవ తెలంగాణ - సిద్దిపేట

రైతు బీమా తరహాలోనే కార్మికులకు బీమా తీసుకొస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. జిల్లా కేంద్రమైన సిద్దిపేట కొండా భూదేవి గార్డెన్‌లో ఆదివారం భవన నిర్మాణం కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం అధ్యక్షత భవన నిర్మాణ కార్మికుల బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'నా శక్తినంతా ఉపయోగిస్తా. కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తా. మీ వెంట.. మీకు తోడుగా ఉంటా. మీరంతా ఐక్యంగా ఉండాలి. మీ దీవెనలు, మీ ఆశీర్వాదం నాపై ఉండాలి' అని అన్నారు. ఏ ప్రగతికైనా మూల ఆధారం కార్మికుడని, ప్రభుత్వం అయినా ప్రైవేట్ అయినా నడిచేది కార్మికుడి కష్టం మీదనని, సంపాదించే ధనానికి ఇం'ధనం' కార్మికుడి చెమట చుక్కేనని అన్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో భవన నిర్మాణ రంగ కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రతీ భవన నిర్మాణ కార్మికుడు కార్డు కలిగి ఉండాలని, అందుకు అవసరమైన డబ్బులు తానే వెచ్చిస్తున్నట్లు, కార్డు ఉంటేనే మీరు లబ్ధి పొందే అవకాశం ఉన్నదని, అందరూ రిజిస్ట్రేషన్ చేయించుకుని కార్డు పొందాలని, ఇందు కోసం క్యాంపు కార్యాలయంలో కౌంటర్ ఏర్పాటు చేసినట్లు, అమావాస్య రోజున ఐదు కౌంటర్లు ఏర్పాటు చేయిస్తానని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుబీమా తరహాలో కార్మిక బీమా చేయాలని నిర్ణయించినట్లు మంత్రి ప్రకటించారు. డిజిటల్ కార్డుల రూపకల్పనకు స్పెషల్ డ్రైవ్ చేపడుతామని చెప్పారు. ఈ మేరకు అప్పటికప్పుడే కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, కమిషనర్ రాణి కౌముదితో చర్చించారు. మార్గదర్శకాలకు అనుగుణంగా ఓ ఏజెన్సీ ద్వారా సభ్యత్వం పొందిన కార్మికుడి వేలిముద్ర సేకరించి, నామిని వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని, దాంతో సమగ్రమైన సమాచారం కలిగి ఉండటంతో అర్హులైన మీకు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ ఫలం అందుతుందని అవగాహన కల్పించారు. ఒక్కసారి డిజిటల్ కార్డు చేసుకుంటే ఐదేళ్ల వరకే పరిమితం అయిందని, తిరిగి రెన్యూవల్ బాధలకు మీరు పడుతున్న బాధలు గుర్తించి ఇప్పుడు ప్రభుత్వం పదేళ్లకు పెంచిందని చెప్పారు. ఇది వరకూ లక్షన్నర ఉన్న భవన నిర్మాణ కార్మికుడి భీమా ఇక నుంచి రూ.3 లక్షలకు పెంపునకు సీఎం కేసీఆర్ చర్చించి కృషి చేస్తానని మంత్రి హరీశ్ హామీనిచ్చారు. ఇటీవల కార్మిక-ఆరోగ్య శాఖ కార్మికుడి వైద్య సేవలపై చర్చించి ఒప్పందం కుదుర్చుకున్నదని, రూ.5 లక్షల వరకూ ఉచితంగా ఆరోగ్య శ్రీ వైద్య సేవలు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వర్తించేలా చర్యలు ఉంటాయని వెల్లడించారు. అలాగే క్యాన్సర్, గుండె చికిత్సలకు రూ.10 లక్షల వరకూ ఆరోగ్య భీమా వర్తించేలా ఈ ఆగస్టు నెల నుంచి అమలు కాబోతున్నదని తెలిపారు. సిద్దిపేట శివారు మందపల్లిలో కార్మిక భవన్ నిర్మాణం కోసం ఎకరం స్థలాన్ని కేటాయిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. సిద్దిపేటలో ఎల్అండ్ టీ, సెట్విన్, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా శిక్షణ కేంద్రం, న్యాక్ శిక్షణ కేంద్రాలు ఉన్నాయని, వాటి ద్వారా మీలో నైపుణ్యాలను పెంచుకోవచ్చునని, ఆయా శిక్షణ కేంద్రాల్లో వెళ్లేలా మీ పిల్లలను ప్రోత్సహించాలని, ఆ శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆసక్తికరంగా ఫోను లైనులో మంత్రుల సంభాషణ

సిద్దిపేటలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల బహిరంగ సభలో ఆసక్తికరంగా ఫోన్‌లైన్‌లో కార్మిక మంత్రి మల్లారెడ్డి, ఆరోగ్య మంత్రి హరీశ్‌రావు సంభాషణ జరిపారు. ఈ మేరకు కార్మికులను ఉద్దేశించి కష్టపడ్డ, పాలు అమ్మిన, పూలు అమ్మిన, ఎమ్మెల్యేగా, మీ కార్మిక మంత్రిగా ఇవాళ మీతో మాట్లాడుతున్నానని, అక్కడి సభలో కార్మికులందరినీ ఉత్సాహపరిచారు. మంత్రి హరీశ్‌రావు సూచన మేరకు సిద్దిపేట జిల్లాతో పాటు రాష్ట్రంలో జిల్లాకో కార్మిక భవన్ మంజూర్ కార్మిక మంత్రిగా డిక్లేర్ చేస్తున్నా అంటూ చెప్పారు. కార్యక్రమంలో 14 రంగాల కార్మికుల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం చెట్ల పెంపకం అవసరం

ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం చెట్ల పెంపకం ఎంతో అవసరమని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట మున్సిపల్ ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమానికి హాజరైన మంత్రి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చెట్టు-బొట్టుగా పేరు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో చెట్ల పెంపకం ద్వారా 7.4 శాతం గ్రీన్ కవర్ పెంపొందించిన ఒకే ఒక రాష్ట్రం మనదని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆస్పత్రులు కట్టడం కాదని, వ్యాధులు రాకుండా కాపాడుకోవడం అవసరమని అన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందిచాలని, ఊపిరి తిత్తుల కాపాడాలని, చెట్లు పెంచడం ద్వారా అన్ని రకాలుగా ఆరోగ్య అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఉపరితల స్వచ్ఛ గోదావరి తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. ఆహారం, వ్యవసాయంలో రసాయనాలు తగ్గించి స్వచ్ఛమైన గోదావరి నీళ్లతో పండించిన పంట అందించాలని కోరారు. హరితహారంలో భాగంగా మొక్కల పెంపకం మొదలు పెట్టామని, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది ప్రతిరోజూ ఉదయం వార్డులలో చెత్త వేరడం ఒక మంచి పరిణామమన్నారు. కౌన్సిలర్లు చెత్త ఏరడంతో ప్రజల్లో అవగాహన, చైతన్యం కలుగుతుందని, తెలిపారు. మున్సిపల్ సిబ్బంది, కార్మికులు మంచిగా పని చేస్తున్నారని, తెలిపారు. జాతీయస్థాయిలో సిటిజన్ ఫీడ్బ్యాక్‌లో మనం రెండో స్థానంలో ఉన్నామని అన్నారు. మొక్కలు పంచడమే కాదని, పెంచే విధంగా కౌన్సిలర్లు సిబ్బంది ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, వైస్ చైర్మన్ కనకరాజు, కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపును పరిశీలించిన మంత్రి

కోమటి చెరువు కాలువలో పేరుకుపోయిన చెత్త, గుర్రపు డెక్క తొలగింపు కోసం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. వర్షాల కారణంగా వరద కాల్వతో ప్రభావిత ప్రాంతాలలో ఇబ్బందులు తలెత్తకుండా ముందుచూపుతో పదేళ్ల క్రితమే కోమటి చెరువు కాలువను పునరుద్ధరణ చేశామని తెలిపారు. దీంతో ఆ ప్రాంతమంతా సురక్షితంగా ఉన్నదన్నారు. ఈ మేరకు కోమటి చెరువు కాలువలో దాదాపు 2 కిలోమీటర్ల మేర పేరుకుపోయిన చెత్త, డేబ్రీస్, గుర్రపు డెక్క తొలగింపు చర్యలను బావీస్ ఖాన పూల్ వద్ద పర్యవేక్షించారు. త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపాలిటీ అధికారులకు సూచించారు.

పేదింటి ఆడబిడ్డకు ప్రభుత్వం అండ

'పెండ్లి తర్వాత తొలిసూరు కాన్పు పైసలు కూడా మీకు తప్పాలన్నదే మా ప్రయత్నం. గరీబోళ్ల అనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రికి పోయి పైసలు ఖర్చు చేయొద్దు. పేదింటి ఆడబిడ్డలకు ప్రభుత్వం అండగా ఉంటుంది' అని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ పరిధిలోని చిన్నకోడూర్-63, నంగునూరు-49, సిద్దిపేట రూరల్-22, నారాయణరావుపేట-15 మొత్తం 149 మంది లబ్ధిదారులకు రూ.1.49.17.284 కోట్ల కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు, నియోజకవర్గ పరిధిలోని పట్టణం, సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్, చిన్నకోడూర్, నంగునూరు, నారాయణరావుపేట మండలాల్లోని 81 మందికి సీఎంఆర్ఎఫ్ రూ.21.37.500 చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు పెద్దన్న మన కేసీఆర్ సార్ అని చెప్పారు. కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ తో పేదింట్లో కల్యాణ కాంతులు ఉన్నాయని, ఆడబిడ్డల ఆత్మీయ బంధువు సీఎం కేసీఆర్ అని అన్నారు. పేదింటి ఆడబిడ్డకు ఆసరాగా నిలిచి, కడుపు నిండా మీకు రుచికరమైన భోజనం పెట్టి, రూపాయి లంచం లేకుండా కల్యాణ లక్ష్మీ షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇచ్చి ఆదుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కుల వృత్తులను బలోపేతం.. సీఎం కేసీఆర్ ఆలోచన

కుల వృత్తులను బలోపేతం చేయాలని సీఎం కేసీఆర్ ఆలోచన అని, ఇది ఆరంభం, నిరంతర ప్రక్రియ అని, దశలవారీగా అర్హులైన వారందరికీ అందిస్తామని, స్వయం ఉపాధి పొందేలా సీఎం కేసీఆర్ ఇచ్చిన లక్ష రూపాయల బీసీ బంధు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పట్టణంలోని వయోలా గార్డెన్‌లో ఆదివారం ఉదయం బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో కులవృత్తులను ప్రోత్సహం కోసం లక్ష రూపాయల గ్రాంట్ చెక్కులను రాష్ట్రంలోనే తొలిసారిగా సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని 300 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు బ్యాంకు లింకేజీ పేరిట బీసీలకు ప్రభుత్వం 60 శాతం సబ్సిడీ, బ్యాంకు 40 శాతం కట్టేవారని, కానీ మన సీఎం కేసీఆర్ ఇవేమీ షురిటీ, డాక్యుమెంట్స్ లేకుండా నేరుగా గ్రాంట్ రూపంలో లక్ష రూపాయలు మీకు అందించేలా ఆలోచన చేశారని తెలిపారు. ఇది వరకే రజకులు, నాయి బ్రాహ్మణులకు ఉచిత కరెంటు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. గీతా కార్మికులకు లైసెన్స్ ఆటో రెన్యువల్ సిస్టం తీసుకొచ్చామని, అలాగే వైన్స్ లలో రిజర్వేషన్లు కల్పించామని చెప్పారు. మన సిద్దిపేట మత్స్యకారులు ఇతర రాష్ట్రాలకు చేపలు ఎగుమతి చేసేంతగా మత్స్య సంపద పెరిగిందని చాలా సంతోషంగా ఉందని, లారీల కొద్దీ చేపలు, రొయ్యలు విజయవాడ, కలకత్తా, చంద్రాపూర్, హైదరాబాద్ తదితర ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నాయని తెలిపారు. 300 బీసీ రెసిడెన్షియల్ హాస్టల్ వచ్చాయని, వారం రోజుల్లో సిద్దిపేటకు డిగ్రీ బీసీ రెసిడెన్షియల్ తేవోతున్నట్టు ప్రకటించారు. యాదవ, కుర్మ కులస్తులకు గొర్రెల యూనిట్లు అందించి తెలంగాణ ప్రభుత్వం వారి కులవృత్తిని ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. పదవ, బతుకమ్మ పండుగకు చేనేత చీరలు అందరికీ అందించి చేనేత వృత్తికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. అన్ని కులాలను అన్నీ రకాలుగా అభివృద్ధి పరిచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అన్నీ కులాలలో అర్హులైన వారందరికీ దశల వారీగా ఈ పథకాన్ని వర్తింపజేస్తామని, పారదర్శకంగా ఈ పథకానికి అర్హులను ఎంపిక చేశామని, ప్రభుత్వం అందించే లక్ష రూపాయల గ్రాంట్ స్వయం ఉపాధి కోసం వినియోగించి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. కులవృత్తి పై ఆధారపడిన అన్నీ కులాల అభివృద్ధి కోసం పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి మీ దీవెనలు, ఆశీర్వాదాలు కావాలని మంత్రి కోరారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ బీసీ లక్ష రుణం కోసం 12 వేల అప్లికేషన్స్ వచ్చాయని, మంత్రి ఆదేశాల మేరకు ప్రాధాన్యత ప్రకారం లబ్ధిదారుల ఎంపిక జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మీ కులవృత్తులను కాపాడుకోవాలని, మీ వ్యాపారం పెంచుకోవాలని లబ్ధిదారులను కోరారు. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, వివిధ మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రా, కలకత్తా, మహారాష్ట్రకు సిద్దిపేట చేపల ఎగుమతి

'మిషన్ కాకతీయతో చెరువులు పునరుద్ధరణ జరిగి కాళేశ్వరం ప్రాజెక్టుతో యేడాది పొడవునా చెరువులు, కాల్వల్లో పుష్కలంగా నీళ్లు ఉంటున్నాయి. ఉచిత చేప పిల్లల పంపిణీ పేరిట సిద్దిపేట జిల్లాలోని చెరువులు, జలాశయాల్లోకి కోట్లాది చేప పిల్లలను విడుదల చేశారు. ఫలితంగా సిద్దిపేట జిల్లాలో చేపల ఉత్పత్తి పెరిగింది. ఇప్పుడు చేపలను పశ్చిమ బెంగాల్-కలకత్తా, మహారాష్ట్రలోని చంద్రాపూర్, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, రాజమండ్రి, కాకినాడకు ఎగుమతి చేస్తున్నాం' అని ఆదివారం క్యాంపు కార్యాలయంలో మంత్రి హరీశ్‌రావును సిద్దిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత-వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మత్స్యకారులు తమ ఆనందాన్ని పంచుకున్నారు.

పంచాయతీ కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదు

- కార్మికుల సమ్మెకు సీఐటీయూ మద్దతు
- జేఏసీ నాయకులు వెంటనే చర్చలు జరపాలి
- 25వ రోజుకు చేరిన కార్మికుల సమ్మె
- నేడు ఛలో కలెక్టరేట్

నవ తెలంగాణ-కొండపాక

తమ సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఆదివారం 25వ రోజుకు చేరుకుంది. కొండపాక మండలంలో చేపట్టిన సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు, మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య సందర్శించి వారికి మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. వెంటనే రాష్ట్ర జేఏసీ నాయకత్వంతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్,ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా 2023 జనాభా లెక్కల ప్రకారం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి సమాన వేతనాలు ఇవ్వాలని అన్నారు. తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ నెల 31వ తేది సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో గ్రామపంచాయతీ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికులు ఆరుట్ల నర్సింలు, జాలిగామ ప్రభాకర్,పల్లె శ్రీనివాస్, నరహరి, నేరటి కలవ్వ, కిష్టయ్య, పంజా శ్రీనివాస్, కొమ్ము నర్సింలు, పుష్ప, రాజవ్వ,రాజు, లక్ష్మి, నరసవ్వ, మల్లవ్వ, ఎల్లయ్య, గండయ్య, ఎల్లయ్య, ఆమ్మార్తి,మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు



నవతెలంగాణ-నంగునూరు

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షుడు దేవులపల్లి రాజమౌళి కోరారు. ఆదివారం నంగునూరు మండల పరిషత్తు కార్యాలయం ముందు జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె 25వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 జీఓ ను తక్షణమే అమలు చేయాలని కోరారు. 51జీఓను రద్దుచేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు 25 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదని ఆరోపించారు. నేడు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు మండలంలోని అన్ని గ్రామాల కార్మికులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకురాలు బాల్ నర్సవ్వ, మండల ప్రధాన కార్యదర్శి చిట్యాల కనకయ్య, కార్యదర్శి బెల్లం బాలయ్య, ఉపాధ్యక్షులు పిల్లి రవీందర్, అమ్ముల ప్రవీణ్, పాలమాకుల కనకవ్వ, నంగునూరు పోచవ్వ, బద్దిపడగ శంకర్ నాయక్, రాజగోపాలపేట మల్లయ్య, మన్నె యాదవ్వ, బత్తుల యాదవ్వ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 25 రోజుకు చేరుకుంది. గజ్వేల్ ఐటీసీ వద్ద జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో సీఐటీయూ జిల్లా నాయకులు వెంకట చారి పాల్గొన్నారు. తమ





న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని గత 25 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడం ధారుణమన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఏళ్ల తరబడి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే కార్మికులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ నెల 31న నిర్వహిస్తున్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ ముట్టడి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు మహాలక్ష్మి, బెజగామ స్వామి, నాంపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జన రంజక పాలన సాగిస్తున్న కేసీఆర్



నవ తెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ జన రంజక పాలన అందిస్తున్నారని ఎఫ్‌డీసీ చైర్మెన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం జగదేపూర్ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు కనకవ్వ, కృష్ణవేణిలతోపాటు మరో 60 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు కృషితో వట్టిపల్లి గ్రామానికి నాలుగు కిలోమీటర్ల బీటీ రోడ్డు రూ.8 కోట్లు మంజూరైందన్నారు. రాబోయే రోజుల్లో రోడ్డు పనులు వెంటనే చేపడతామని చెప్పారు. రాబోయే కొద్ది నెలల్లోనే వట్టిపల్లి గ్రామాన్ని రూపురేఖలు మారుస్తామన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, వీ పి ఆర్ మీడియా ఇన్చార్జి హైమద్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు యశ్వంత్ రెడ్డి, విజయ్, గ్రామ ఉపసర్పంచ్ మల్లేశం, నాయకులు శ్రీశైలం, మహేష్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామ సర్పంచ్ దేవసాని సుశీల భర్త దేవసాని రాజిరెడ్డి గతంలో మృతి చెందారు. ఆదివారం ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హుస్నాబాద్ మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తొగుట : మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించామని పెద్ద మాసాన్ పల్లి గ్రామ సేవా కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం మండలం పెద్ద మసాన్ పల్లి మధిర గ్రామం ఇందిరానగర్ కాలనీలో గత 20 రోజుల క్రితం క్రిమి సంహారక మందు తాగి నాంచార్ పల్లి రవి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సేవా కమిటీ సభ్యులు రవి కుటుంబానికి రూ.21,700 ఆర్థిక సహాయం అందించారు. రవి కుటుంబానికి చేదోడుగా ఆర్థిక సహాయం అందించామని కమిటీ సభ్యులు తెలిపారు. కుటుంబంలో నలుగురు ఆడపిల్లలు ఉన్నందున ,మున్ముందు వారి చదువులకు కావాల్సిన బుక్స్, సామగ్రి తదితరాలను అందించేందుకు మేము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం వారికి సహకారం అందిస్తుందని ఎంపీటీసీ భరోసా ఇచ్చారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన నర్సారెడ్డి

నవ తెలంగాణ-గజ్వేల్

బాధిత కుటుంబాలను సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పరామర్శించారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో మృతి చెందిన నల్ల రాములు, ములుగు మండలం మామిడాల గ్రామంలో మృతి చెందిన విశ్రాంతి ఉద్యోగి యాదవ రెడ్డి కుటుంబాలను ఆయన పరామర్శించారు. మృతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.



మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణం వెలుగల వారి కాలనీకి చెందిన రైతు వెలుగల చిన్న కిష్టయ్య (57) ఆదివారం ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మృతదేహానికి సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే తో పాటు మాజీ జడ్పీటిసి కొమ్ము నర్సింగరావు,కాంగ్రెస్ చేర్యాల మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, ఉట్లపల్లి శ్రీనివాస్,దాసరి శ్రీకాంత్, బుట్టి యాదగిరి, వెలుగల శ్రీనివాస్, వేలాద్రి అంజిరెడ్డి, బాల నర్సయ్య, బొడగం నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.





'లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ' ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-సంగారెడ్డి

లయన్స్ క్లబ్ అంతర్జాతీయ డైరెక్టర్ ఘట్టమనేని బాబూరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మధ్యాహ్నం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో స్థానిక లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ బృందం కార్యదర్శి లయన్ లాడె మల్లేశం అధ్వర్యంలో 300 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి లయన్ నాయికోటి రామప్ప, విటల్, జనరాసిటి, జోన్ చైర్మెన్ లయన్ గుమ్మడిదల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణపై అవగాహన

నవతెలంగాణ-జిన్నారం

కుటుంబ నియంత్రణకు సంబంధించి అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్టు మండల కేంద్రమైన జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోమల తారక తెలిపారు.

డాక్టర్లకు, స్టాఫ్ నర్సులకు అనేక రకాలైన శిక్షణా కార్యక్రమాలను, కుటుంబ నియంత్రణ ఆధునిక పద్ధతులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహి స్తోం దన్నారు. ఈ క్రమంలోనే హైదరాబాదులో ఐద్రోజుల పాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్టు ఆమె చెప్పారు. దీనిలో భాగంగానే రీజినల్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ట్రైనింగ్ సెంటర్ నిర్వాహకుల నుంచి ట్రైనింగ్ సర్టిఫికెట్ అందుకున్నట్టు చెప్పారు. కుటుంబ నియంత్రణకు సంబంధించిన ఆధునిక పద్ధతు లపై జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా మహిళలకు సంబంధించి ఆధునిక కుటుంబ నియంత్రణ పద్ధతులపై విస్తృతస్థాయిలో అవగాహన కల్పిం చాల్సిన అవసరం ఉందన్నారు. ట్రైనింగ్ సెంటర్లో అత్యు త్తమంగా శిక్షణ ను అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.





పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరో వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి అన్నారు. బాలాజీ నగర్, కేబీఆర్ కాలనీల్లో వర్షాలకు ఏపుగా పెరిగిన గడ్డి మొక్కలను కార్యకర్తలతో కలిసి తొలగించి ఆదివారం శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షా కాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని.. ప్రతి ఒక్కరూ తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత గుండ్ల మహేందర్ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక.. మొహరం వేడుక

ఇంతేశేవాలి దర్గాలో ఢిల్లీ వసంత్ ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-ఝరాసంగం

త్యాగానికి ప్రతీకగా, కుల మతాలకు అతీతంగా జరిపే పండగే మొహరం అని జికాట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఢిల్లీ వసంత్ అన్నారు. మొహరం పండగ సందర్భంగా మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో గల ఇంతేశేవాలి దర్గాలో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. లాల్ సాబ్, హిమము కసిం, జుల్ఫకరి, సిద్ది సాహెబ్ పీర్లను సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం బానేకర్లు ఆయన్ను శాలువాతో సన్మానించారు. వార్డు సభ్యులు, గ్రామ పెద్దలతో పలు విషయాలు చర్చిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అజీజ్, సొసైటీ చైర్మన్ గౌసొద్దిన్, బృందం సభ్యులు జనార్ధన్, బిల్లీ పురం మాధవరెడ్డి, మహిపాల్, మూర్తి స్వామి, రహీముద్దీన్, రమేష్, గ్రామస్తులు వీరన్న, విఠల్, సంతోష్ కుమార్, చిరంజీవి,దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనంలో సన్మానం...

గ్రామంలోని అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ యువసేన అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు, జికాట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఢిల్లీ వసంత్‌కు యువకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవడంలో యువత ముందువరుసలో నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ అంటే జ్ఞానమని.. రాబోయే రోజుల్లో 'జ్ఞానం వర్ధిల్లాలి' అని ఆయన అభివర్ణించారు. సత్కరించిన వారిలో అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు చిరంజీవి,సభ్యులు క్రిష్ణ,మారుతి, బాలరాజ్, నవీన్, లక్ష్మణ్ విట్టల్, శంకర్, రామయ్య, విజయ్ కుమార్, గోపాల్, లాలప్ప, తదితరులు పాల్గొన్నారు.





ఖేడ్ మూడో వార్డులో మెడికల్ క్యాంపు

నవతెలంగాణ-నారాయణఖేడ్

గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాలకు కారణంగా ప్రభుత్వం తరుపున ఖేడ్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దారం శంకర్ సహకారంతో మూడో వార్డులోని మంగల్‌పేట్ సంగమేశ్వర్ మందిరంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దారం శంకర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఏదైనా జలుబు, దగ్గు లాంటివి ఉంటే వెంటనే ఈ శిబిరంలో చూయించుకోవాలన్నారు. కాలనీ వాసులు ఈ మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగ ఉండాలన్నారు.

త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని కాసాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి స్కూల్ టాపర్ నిలిచిన రెడ్డిఖానాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి హరిత త్రిబుల్ ఐటీ బాసరలో సీటు సాధించింది. దీంతో ఆ విద్యార్థిణికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి సహకారంతో అందోల్ కళ్యాణ్ కుమార్, మహమ్మద్ కాజా చేతుల మీదుగా ఆదివారం రూ.5000 ఆర్థిక సాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సదరు విద్యార్థినికి ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోవడంతో ముందే వచ్చిన రత్నపురి పాలిటెక్నిక్ కాలేజీ సీటు చేజారిపోయిందని.. మరొక అవకాశంగా త్రిబుల్ ఐటీ బాసరలో సీటు వచ్చిందన్నారు. వారి ఆర్థిక ఇబ్బందుల గురించి ఆవుల రాజిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. మానవ దృక్పథంతో స్పందించి త్రిబుల్ ఐటీ లో చేరడానికి అయ్యే ఖర్చు తాను భరిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఆయన సహకారంతో ఆదివారం ఆర్థిక సాయం చేశామన్నారు. అనంతరం ఆ విద్యార్థిణి మాట్లాడుతూ.. ఆర్థిక సహాయం అందించిన ఆవుల రాజిరెడ్డికి, సహాయ సహకారాలు చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపింది. వారి వెంట దూదేకుల సలావుద్దీన్, సాకలి ప్రమోద్ కుమార్ విద్యార్థిని కుటుంబ సభ్యులు ఉన్నారు.





ఆగస్టు 6న అమృత్ భారత్ స్టేషన్‌కు శంకుస్థాపన

నవతెలంగాణ-జహీరాబాద్

'జహీరాబాద్ రైల్వే స్టేషన్' అమృత్ భారత్ రైల్వే స్టేషన్‌గా ఎంపికైన విషయం విధితమే. అయితే ఈ స్టేషన్‌లో వివిధ సౌకర్యాలు నిమిత్తం ఆగస్టు 6న ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీలో వర్చువల్ ప్రారంభోత్సవం చేయనున్నట్టు సీనియర్ డివిజనల్ ఇంజనీర్ కేకే బి గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ ఆవరణలో శంకుస్థాపన శిలాఫలకం ఏర్పాటుకు ఆదివారం స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ బిక్షపతి స్టేషన్ మాస్టర్ మాధవ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-కల్హేర్

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పవన్ కళ్యాణ్ అన్నారు. నిజాంపేట మండలంలోని నాగ్‌దార్ గ్రామంలో ఆదివారం హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అంతకుముందు గ్రామంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును స్థానిక గ్రామ సర్పంచ్ రవీల మధుకర్ ప్రారంభించి మొదట వైద్య పరీక్షలు చేయిం చుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్, సర్పంచ్ మాట్లాడుత హ.. వర్షాకాలంలో వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల న్నారు. నివాసం ప్రాంతం చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. ఇళ్లల్లోని పూల తొట్టిల్లో నీళ్ల గాని, ఫ్రిజ్‌లో, కూలర్లో నీళ్ల గాని ఎప్పటికప్పుడు పారబోసి శుభ్రపరచుకో వాలన్నారు. ఇటీవల హై ఫ్లూ అనే వ్యాధి ఎక్కువగా విస్తరిస్తు న్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించి ఆరోగ్యా లను కాపాడుకోవాలని సూచించారు. వాంతులు, విరేచనాలు, జ్వరం దగ్గు లాంటి వ్యాధుల లక్షణాలు ఉంటే.. వెంట నే గ్రామంలోని ఏఎన్ఎంను, ఆశా కార్యకర్తను సంప్రదిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అడివప్ప, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





మతసామరస్యానికి ప్రతీక మొహరం

నవతెలంగాణ-జహీరాబాద్

మొహరం పండగ మతసామరస్యానికి ప్రతీక అని.. అన్ని మతాలవారు కలిసి ఈ పండుగను నిర్వహించుకోవడం ఆదర్శప్రాయమన్నారు. జహీరాబాద్ మండలం హుగ్గేల్లి గ్రామంలో ఆదివారం జరిగిన మొహరం వేడుకల్లో ఆయన పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మాజీ సర్పంచ్ శంకర్, మహ్మద్ యూసుఫ్, గోపాల్, మహ్మద్ షరీఫ్, సర్పంచ్ పి.రాజు,ఎంపీటీసీ జోసెఫ్ రాములు, హుస్సేన్, అహ్మద్, చాంద్, మున్ను, జావిద్, శ్రీశైలం, లక్ష్మణ్, రవి,మధు పాల్గొన్నారు

దివ్యాంగుడికి ఎండిఆర్ ఫౌండేషన్ చేయూత



రూ.60 వేలతో కృత్రిమ కాలు ఏర్పాటు

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఓ ప్రమాదంలో గాయపడి వికలాంగుడిగా మారిన ఓ వ్యక్తికి బతుకు పై భరోసా కల్పించేలా ఎండిఆర్ ఫౌండేషన్ చేయూతనందించింది.పటాన్‌చెరు పట్టణంలోని జేపీ కాలనీకి చెందిన సుదర్శన్ చారి ఓ బిర్యాని సెంటర్లో సప్లయర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొద్దిరో జుల క్రితం ప్రమాదంలో తీవ్ర గాయాలవడంతో కాలు పోగొ ట్టుకున్నాడు. దీంతో కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయం ఎండిఆర్ ఫౌండేషన్ చైర్మెన్ లయన్స్ క్లబ్ అంతర్జాతీయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు మాదిరి దేవేందర్ రాజు దృష్టికి వెళ్లగా.. ఆయన వెంటనే స్పందించి రూ.60 వేలతో కృత్రిమ కాలు ఏర్పాటు చేయించారు. ఆదివారం దివ్యాంగుడు సుదర్శన్ చారి కుటుంబంతో కలిసి దేవేందర్ రాజు ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కాలు లేక తన జీవితమే చీకట్లోకి వెళుతుందనుకున్న సమయంలో తమకు ఆర్థిక సహకారంతో ఆదుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.



అంగరంగ వైభవంగా లింగమయ్యకు బోనాలు

నవతెలంగాణ-గుమ్మడిదల

మంబాపూర్, గుమ్మడిదల గ్రామాల్లో ఆదివారం అంగరంగ వైభవంగా దుర్గమ్మ, లింగమయ్య బోనాల వేడుక నిర్వహించారు. అధిక సంఖ్యలో తరలివ చ్చిన భక్తులు.. పోతరాజుల విన్యాసాల ఆనందోత్సవాలతో మధ్య తిలకించారు. అనంతరం గ్రామ పొలిమేర చెట్టు సర్వ్‌గంపతో గ్రామంలో ఉన్న గ్రామదేవతలను పొలిమేర చుట్టూ తిరిగి కట్టడి చేసే కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. పటాన్చెరువు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ లింగమయ్యను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ పాలకవర్గం సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ రాయపోల్

నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలబడి ఆదుకుంటుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొల్లపల్లి అన్నారు. ఆదివారం రాయపోల్ మండలం రామరం గ్రామంలో మాసాన్‌పల్లి ఎల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎల్లవ్వ మృతి చెందడం చాలా బాధాకరం, ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10 ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో జాల దుర్గ ప్రసాద్, రెడ్డబోయిన కనకరాజు, హన్మంత్, గణేష్, బక్కోళ్ల దుర్గయ్య, హన్మంతు, ఎల్లయ్య, ఉషిగారి స్వామి పాల్గొన్నారు.



రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవ తెలంగాణ-గజ్వేల్

రైతు బీమా కోసం వచ్చే నెల 5వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కళ్యాణ్‌కార్ నర్సింగరావు సూచించారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ క్లస్టర్లో 300 పైగా రైతులు పట్టా పాస్ బుక్‌లను కలిగి ఉండి ఇప్పటివరకు ఆన్లైన్లో రైతుబీమాకు దరఖాస్తు చేసుకోలేదన్నారు. రైతు బీమా, రైతు బంధు పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. రైతుల కోసం ఉచిత కరెంటు, విత్తనాలు, ఎరువులు, రైతుల పెట్టుబడి ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతు బీమా కోసం పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, రైతు బీమా పత్రాలను స్థానిక వ్యవసాయ అధికారుల వద్ద తీసుకు వెళ్లాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మల్లేశం, బాకీ స్వామి, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.